THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
హకల్ బెరీపిన్
(మార్క్ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

318 280

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : సూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 119 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 29-7-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంపై ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నం

9 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ స్థాపన

శాసనసభాసభ్యుల పరిపత్తు తీర్మానం: సభలో ప్రముఖులసూచనలు

మద్రాసు, జులై 27 : వివాదములేని ప్రాంతాలతో రాష్ట్రం నిర్మించడం వాంఛనీయమని ఇవ్వాళ ఇక్కడ మెమోరియల్ హాల్లో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రశాసన సభ్యుల సమావేశంలో పలువురు వక్తలు సూచించారు.

రాష్ట్రంలోని ప్రముఖ నాయకుల, వివిధ దృక్పథాల అభిప్రాయాల సమీకరణ నిమిత్తం ఆంధ్రమహాసభవారితో చేరి సర్వవిధాలా ప్రయత్నం చేయుటకు 9 మంది సభ్యులు గల ఒక కమిటీ సమావేశంలో నియమించబడింది

ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4వరకు ఏకధాటిగ జరిగిన చర్చలలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 14మంది శాసన సభ్యులు పాల్గొన్నారు ఇందులో కాంగ్రెసువారు 8 ప్రజాపార్టీ 3, కమ్యూనిస్టులు, 2 సోషలిస్టు 1, షెడ్యూలు జాతుల ఫెడరేషన్ 1 స్వతంత్రులు 4గురు.

చర్చముగిసిన తరువాత సమావేశం శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానము ఆమోదించింది.

తీర్మానము

"ఆంధ్రరాష్ట్ర వాంఛ మన దేశంలో చాల ప్రబలంగ వుండనవం ఈ శాసనసభ్యుల సమావేశంలో కూడ స్పష్టమైంది. వివాదము లేని ప్రాంతాలతో రాష్ట్రం నిర్మించడం వాంఛనీయమని బహుజనులు అభిప్రాయపడిరి

"ప్రజలలోని తీవ్రత ఉపవాసములుగను, సత్యాగ్రహములుగను, అక్కడక్కడ పరిణమించుతుండటం రాజకీయాభిప్రాయాలవల్ల దిక్కు మొక్కు లేని ప్రకటనలు చెలువడటం రాష్ట్ర నిర్మాణానికి బాధ్యత వహించవలసిన అధికార్లు తగినంత చొరవ చూపకపోవడం ప్రస్తుత పరిస్థితులలోని విశేషాంశములుగ సభవారు గుర్తించారు"

"అందువలన ఆంధ్రరాష్ట్రంలోని ప్రముఖ నాయకుల, వివిధ దృక్పథాల అభిప్రాయాల సమీకరణ ఆంధ్రమహాసభవారితో చేరి అన్నివిధాల ప్రయత్నంచేయుటకు ఈక్రింది ఉపసంఘమును ఈసమావేశంవారు నియమించుచున్నారు.

1. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, 2. దామెర్ల వెంకటరావు, 3. యం. వెంకటసుబ్బారెడ్డి, 4. శిద్దన్న గౌడ్, 5. తరిమెల నాగిరెడ్డి, 6. వావిలాల గోపాలకృష్ణయ్య, 7. కందర్ప వెంకటరాకేశిం, 8. ఉయ్యూరు కుమారరాజా, 9. పసల సూర్యచంద్రరావు"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ నిర్వివాద ప్రాంతాలతో వెంటనే రాష్ట్రమును ఏర్పాటుచేయాలనీ మదరాసు నగరం భవిష్యత్ గురించి ప్రజాభిప్రాయం తీసుకోవాలని అన్నారు. శ్రీ బాగా ఒడంబడికను అమలు జరిపిన రాయలసీమ తగాదాతీరిపోతుందని చెప్పారు

శ్రీ దామెర్ల వెంకటరావు గారు ప్రసంగిస్తూ మదరాసును ప్రత్యేక పరిపాలన ప్రాంతంగ చేయాలని మదరాసు పౌరులు అందుకు ఆందోళన చేయాలని సూచించారు పరిహార్దు నిర్ణయ పంఘమును నియమించి రాష్ట్ర ఎల్లలను నిర్ణయించాలి. చెన్నపురిని ప్రత్యేక రాష్ట్రం చేస్తేగాని ఆంధ్ర రాష్ట్రం అక్కరలేదనటం మంచిదికాదు ఆంధ్ర రాష్ట్రానికి రు 20 కోట్లు ఆదాయం వుంటుందని చెప్పారు

శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ నిర్వివాద ప్రాంతాలలో రాష్ట్ర నిర్మాణమునకుగాను కాంగ్రెసు కృషీకర్లలోక్, ప్రజాపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదుర్చుటకు ఈ సభవారు ప్రయత్నం చేయాలన్నారు

శ్రీ కే. వి. రామేశంగారు ప్రసం

[1 వ పేజీ తరువాయి]

బొంబయి అమ్మకాల పన్ను బిల్లు

ప్రభుత్వ నిర్ణయంలో మార్పేమీ లేదు

బొంబాయి, జులై 27. బహుముఖ్యమైన అమ్మకాలపన్ను బిల్లును బొంబాయిప్రభుత్వం పదునాలుకు నేటట్లు చేయడానికిగాను తాను చేసిన ప్రయత్నంఅంతా విఫలమైనట్లున్నా, రాష్ట్ర ఆర్థికమంత్రి ఆ బిల్లును రేపు శాసనసభలో ప్రతిపాదించనున్నట్లున్నా, భారతవర్తక్ సంఘాధ్యక్షులు శ్రీపాణ్ లాల్ దేవకరణ్ నాన్జీ నేడు వ్యక్తం చేశారు.

అయితే ఈ బిల్లును ప్రస్తుతం శాసనసభచేత ఆమోదింపజేసినా, ప్రస్తుతం దీన్ని అమలుజరుపక అక్టోబరు నెల దాకా వేచివుండి, వర్తకానికి ఎట్టి నష్టమూ కలకుండా తగిన సహాయం చేకూర్చడాన్ని గురించి ఆలోచించగలనని శ్రీ శివరాజ్ మెహతా తనతో అన్నట్లు ఈయన ఈ సందర్భంలో విశదం చేశారు.

బొంబాయిప్రభుత్వం కొత్తపన్నుల ప్రతిపాదనలపట్ల అసమ్మతినూచకంగా తాము సాగిస్తున్న ఉద్యమాన్ని విస్తృతం చేయడానికిగాను పిపుల్సు కాన్ఫరెన్సువారు నేడు నిశ్చయించుకున్నారు. నేడు జరిగిన పబ్లిక్ సభకు హాజరైనవారు వెయ్యిమందికిపై ప్రతినిధులు హాజరైనారు. రాజకీయాలతో ఎట్టి సంబంధమూ లేనిసంస్థలు ఒక వందకుపైగా ఈ కాన్ఫరెన్సులో జేరాయి. ఇప్పుడు ఈ ఉద్యమాన్ని విస్తృతం చేయగలందులకు ఇట్టి సంస్థల నే ఇంకా ఇందులో చేరవలసిందిగా కోరుతూగూడా వీరు ఒక తీర్మానాన్ని చేశారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ బొంబాయి శాసనసభలో సభ్యుడు, ఈ కాన్ఫరెన్సుఅధ్యక్షుడు శ్రీకాషిర్ బరూవా, ఈ పన్నుల వ్యతిరేక ఉద్యమాన్ని నడిపేందుకు ఒక కార్మిక కార్యాచరణ సంఘాన్ని వెయ్యాలని, ఈ పన్నులపై అసమ్మతులంగా ఓటు చేసిన ఎం.ఎల్.ఏలను, మంత్రులను రాజీనామా చేయాలని కోరారు.



ఆంధ్రరాష్ట్ర సమస్యను చర్చించే నిమిత్తం ఆంధ్రమహాసభవారి ఆధ్వర్యాన ఆంధ్ర శాసనసభ్యుల సమావేశం జులై 27 న మద్రాసులోని మెమోరియల్ హాలులో జరిగింది. సమావేశానికి అధ్యక్షతవహించిన హరిసర్వోత్తమరావుగారు, సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు.

సెప్టెంబర్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సభ

భిన్నాభిప్రాయాల ప్రకటన కూడదని సంజీవరెడ్డిగారి ఉద్బోధ

మద్రాసు, జులై 28. "ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి, రాష్ట్రకాంగ్రెసు తీర్మానాలకు విరుద్ధంగా ఏ శాసనసభ్యుడు మాట్లాడరాదని తీర్మానించుకున్నారు. సభలో కొందరు నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రం కావాలన్నారు. మరికొందరు మద్రాసు నగరంలేని ఆంధ్రరాష్ట్రం కూడదన్నారు అందువల్ల ఈ పరిస్థితులన్నీ పునర్విమర్శచేసి కర్తవ్యాన్ని నిర్ణయించడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని శాసనసభ్యుల సమావేశాన్ని సెప్టెంబరులో ఏర్పాటుచేయ నిశ్చయించాము" అని ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యుల సమావేశానంతరం పత్రికాప్రతినిధులకు చెప్పారు.

సమావేశం శ్రీసంజీవరెడ్డిగారి బసలో నిన్న సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై రెండు గంటలసేపు జరిగింది. సభకు మంత్రులు వారు రంగారెడ్డి పట్టాభిరామారావు, సంజీవయ్యగారలు వచ్చారు. శాసనసభ్యులు టి. యస్. వెంకటసుబ్బారెడ్డి, బాడోల కృష్ణమూర్తిరావు, ఎ బలరామిరెడ్డి, కె. ఆదికేశవులునాయుడు, టి. మల్లయ్య, కొర్దగిరిరావు, లింగారెడ్డి, సంధానారాయణప్ప, శాంతప్ప, కె. వి. వేమారెడ్డి, జి. శివశంకరరెడ్డి, కడప కోటిరెడ్డి, పిడతల రంగారెడ్డి, దండమూడి దశరథరామయ్యనాయుడు, పి. వెంకటస్వామిరెడ్డి, పి. గోపాలకృష్ణరెడ్డి, కమతం పుణ్యగం, ఆలపాటి వెంకట్రామయ్య, అవుతు రామిరెడ్డి, చింతలపాటి ప్రసాదమూర్తిరాజు, పి. సత్యనారాయణరెడ్డి, కె వీరన్న పడాల్, పి. గున్నయ్య, వి. దుర్గాప్రసాద్, వీరభద్రదేవ్ బహదర్, పాలవలస సంగంనాయుడు, హనుమంతు సత్యనారాయణదొర, బుకలాపు లక్ష్మణదాసు, మాగంటి సీతారామదాసు, దామెర్ల వెంకట్రావు, నరసింహ దేవర సత్యనారాయణ, కలిగొట్ల సూర్యనారాయణ మున్నగువారు వచ్చారు.

శ్రీ బుత సమావేశ లక్ష్యాలనుగూర్చి నీలం సంజీవరెడ్డిగారు సభ్యులకు వివరించారు. వారిప్రసంగం చాలాభాగం సోమవారం ఆంధ్రపత్రికలోనే ప్రకటించబడ్డది, మరి కొంతభాగం ఇవాళ ప్రచురిస్తున్నాము. "ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి జరుగవలసింది క్రియగాని ప్రకటనలుగావు. పనిచేసేవారు ఆర్భాటాలు చెయ్యరు. ఈ మధ్యన కాంగ్రెసు సభ్యులు వివిధంగా రాష్ట్ర కాంగ్రెసు తీర్మానాలకు విరుద్ధంగా ప్రకటనలు చేయడం కోచనీయం. ఒక వర్గంవారు రెండు మూడు రకాల ప్రకటనలు చెయ్యడం, వివరణలు చేయడం చూశాము ఇది ఎంతమాత్రం కూడదు. రాయలసీమలో కొంత భిన్నాభిప్రాయం ఉన్నమాట కాదన లేము. అసలు రాయలసీమ అర్థకాభివృద్ధిముందు, రాష్ట్రంతర్వాతే అనే వారు ఉన్నారు. అదిగాక మద్రాసు లేనిదే ఆంధ్రరాష్ట్రం కూడదు అనే వారు ఉన్నారు. వీరు ఇల్లా ఉంటూండగా మంచిచెడ్డలన్నీ చర్చించి, నెల్లూరులోను, ఈ మధ్య కాకినాడలోను 1950 విభజనసంఘ సూచనలు ప్రాతిపదికగా ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని మనం కోరిఉన్నాము. నెల్లూరుసభలో మద్రాసులేని రాష్ట్రం కూడదని అల్పసంఖ్యాకవర్గం ఉన్నా, మెజారిటీతో నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రం కావాలని కోరాము.

అయితే వారి అభిప్రాయాలు బహిరంగంగా పత్రికలకు పరుగులెత్తక ప్రజాస్వామ్య సిద్ధాంతాలననుసరించి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులకు నివేదించే అధికారం ఇచ్చాము.

"అయితే 1952 సం॥ము 1949 సం॥ ఎన్నటికీ గాదు మూడేళ్లు గడచిపోయినవి. ఈ మూడేళ్లుగా కాంగ్రెసేతరులైనవారు కొందరు మద్రాసు అడిగితే రాష్ట్రం రాదని తెలిసినగూడా ప్రజల అభిమానాన్ని చూరగొనడానికి మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం కూడదంటున్నారు. మనకు మద్రాసు ఆంధ్ర రాష్ట్రంలోకివస్తే చేదుగాదు. నాయక

(2-వ పేజీ చూడుడు)

లాహోరులో అహమదియా వ్యతిరేకుల దౌర్జన్యాలు

లాహోరు, జులై 28, నిన్నరాత్రి లాహోరులో అహమదీయ తెగ వ్యతిరేకులు పంజాబ్ రాష్ట్ర ముస్లిం లీగ సభ్యులమీద రాళ్లువిసిరి దౌర్జన్యాలు జరపటంవల్ల పోలీసులు మూడుసార్లు టియర్ గాసును ఉపయోగించ వలసి వచ్చింది. ముస్లిం లీగుసభ్యులు సమావేశంనుంచి తిరిగి వస్తుండగా గుంపులు ఈ దౌర్జన్యాలను జరిపారు. వీటివల్ల లీగుకు సి ఎ. ఖాన్ అనే శాసన సభ్యురాలూ, మరి 11 మందీ గాయపడ్డారు.

ఖోస్లా కమిటీ నివేదిక ఇంకా ప్లానింగ్ కమిషన్‌కు అందలేదు

స్టేట్స్‌కౌన్సిల్‌లో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, జులై 28 'కృష్ణా-వెన్నాన్ ప్రాజెక్టు విషయమై ఖోస్లాకమిటీ విచారణ పూర్తి అయింది. కాని నివేదిక యింకా ప్లానింగ్ కమిషనుకు చేరలేదు.' అని ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ జి ఎల్. నందాగారు నేడు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ప్రకటించారు.

"పంచవర్ష ప్రణాళిక ద్వితీయ భాగంలో చేర్చడానికి మద్రాసు ప్రభుత్వం పంపిన అనుబంధపట్టికలో చెరిన పథకాల్లో 'యిదివొకటి ఈ కమిటీవారియెదుట అపేక్షలు అనేక విధాలయిన అభిప్రాయాలను వెల్లడించారు. ఖోస్లాకమిటీ నివేదికకై ప్లానింగు కమిషను యెదురుచూస్తున్నది' అని శ్రీ నందాగారు అన్నారు.

కేంద్ర మంత్రుల జీతాల బిల్లు

న్యూఢిల్లీ, జులై 28 : హోంసంత్రి డా॥ కట్జూ కేంద్రమంత్రుల జీతాలను నిర్ణయిస్తూ నేడు పార్లమెంటులో ఒక బిల్లును ప్రతిపాదించారు దీనినిపట్టి డిప్యూటీ మంత్రులకు నెలకు 1750, ఇతర మంత్రులకు 2250 ఇవ్వబడుతుంది. డిప్యూటీ మంత్రులు కాక ఇతర మంత్రులకు 2 నెలలకు 500 కు మించకుండా అదనపు ఎలవెన్సులు ఇవ్వవచ్చును ప్రస్తుతం కాబినెట్ హోదాగల మంత్రులకు 3 వేల జీతం, 500 అలవెన్సు ఇవ్వబడుతున్నది. స్టేట్ మంత్రులకు 2 వేలు, డిప్యూటీ మంత్రులకు 2 వేలు ఇవ్వబడుతున్నది.

దేశాంతరం వెళ్లిన వాఫ్ద్ నాయకులకు మెహర్ పాషా పిలుపు

దేశంలో ఏర్పడిన రాజకీయ సమస్యల పరిష్కారానికి ఈజిప్టు ప్రధాని ప్రయత్నం

కెయిరో, జులై 28 వఫద్ పార్టీ నాయకుడు ముస్తాఫా ఎల్ నహాస్‌పాషా, పార్టీ ప్రధానకార్యదర్శి ఫాద్ సెరాగ్ ఎల్ దీన్ పాషా నేడు జెనీవానుంచి కెయిరోకు వచ్చారు.

ప్రధాని అలీ మెహర్ పాషా, దేశంలో రాజుయొక్క రాజ్యపరిత్యాగం అనంతరం చట్టబద్ధమైన పరిపాలనను ఏర్పాటు చేయడానికిగాను చేస్తున్న ప్రయత్నాలలో, వివిధ పార్టీల నాయకులను ఎక్కడవున్నాసరే, దేశానికి తిరిగి రమ్మనికోరడం ఒకటి ఈ కోర్కెను పురస్కరించుకొనే వీరు నేడు కెయిరోకు వచ్చారు. ఇతః పూర్వం ఫరూక్ రాజు ఈ పార్టీని నాశనం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేసాడు.

ఫరూక్ రాజు దేశంనుంచి వెళ్లిపోయిన అనంతరం గతరాత్రి, రీజెంట్సు కౌన్సిల్ వ్యవహారం విషయమై ప్రకటన వెలువడింది. రాజు కొడుకు రెండవ అహ్మద్ షాద్ కు వయస్సు వచ్చేటంతవరకు ఈ కౌన్సిల్ ఆయన తరఫున వ్యవహరిస్తూ వుంటుంది ఈ కౌన్సిల్‌కు ప్రధాని అలీ మెహర్ పాషాయే అధ్యక్షుడు. ఈయనగాక ఇందులో మార్షల్ ఫెరిమహ్మద్ నాగిబ్ బే (సర్వసేనాని) లఫ్టి ఎల్ సయద్ పాషా, అబ్దుల్ రజాక్ సబ్రీ పాషా, జాకీ ఒరాబీ పాషాలు సభ్యులుగా నియమితులైనారు అసలు ఫరూక్ రాజు తన రాజ్య పరిత్యాగ పత్రంమీద సంతకం పెట్టేముందుతనకోడుకుతరఫున ముగ్గురు సభ్యులతో ఒక రీజన్సీ కౌన్సిల్ ను ఏర్పాటుచేసి, దానికి సంబంధించిన కాగితాలమీద సంతకాలు చేసి పోయినట్లుగూడా తెలుస్తున్నది. ఈ రిజన్సీ కౌన్సిల్ కాగితాలకు 2 నకళ్లు తీసి, ఒక దాన్ని రాజు తాలూకు మంత్రి మండలికిన్నీ, రెండో దాన్ని మంత్రి మండలికిన్నీ యిచ్చి వున్నట్లు చెప్పుకుంటున్నారు. అయితే, ఈ రీజెన్సీ కౌన్సిల్‌ను పార్లమెంటుఆమోదించాలి ఫరూక్ రాజు పార్లమెంటును రద్దుచేశాడు అయినా ఇందుకోసమయినా రద్దయిన ఆపార్లమెంటుకు జీవం పోసి,

(2-వ పేజీ చూడుడు)

'రాజవంశాధికారం ఇక లేదు'

కాశ్మీరు ప్రధాని షేకు అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగర్, జులై 27 : కాశ్మీరు ప్రధాని షేకుఅబ్దుల్లా గారు నేటి సాయంకాలము శ్రీనగరులో ఒక బహిరంగ సమావేశమందు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు. కాశ్మీరులో రాజవంశపారంపర్యాధికారం యిక తుడముట్టింది. ఒక్క అధిపతియొక్క నిరంకుశాధికారానికి మనము బానిసలమై ఉండనక్కరలేదు కాశ్మీరు సంస్థానంలోని ఏపౌరుడైనప్పటికీ ఈసంస్థానానికి అధిపతిగా ఎన్నుకోబడి రెండు సంవత్సరాలు ఆపదవిని వహించడానికి అర్హుడైయున్నాడు. ఆగస్టు 11 తేదీన కాశ్మీర్ అసెంబ్లీసభ సమావేశమవుతోంది ఢిల్లీలో ఇండియా ప్రభుత్వంతో వ్రాసికొన్న ఒడంబడికను యీకాశ్మీరు అసెంబ్లీసమావేశం ఆమోదించి అమలు జరుపవలసి ఉన్నది.

కాశ్మీరు నివాసులు కౌనటువంటి యితరులకు కాశ్మీరు పౌరస్వత్వములను కలుగజేయుటకుగాను అట్టివారికి ఉండవలసిన అర్హత ఎట్టిదో రాబోవు అసెంబ్లీ సమావేశం నిర్ణయించాలి. ధనికులైనవాళ్లు కొందరుకాశ్మీరులో ప్రవేశించి కాశ్మీర్ పౌరులనుని చెప్పకొని స్థిరవాసులైన కాశ్మీరు పౌరుల హక్కు భుక్తకులకు భంగంకలుగ జేయవచ్చు మతాతీత రాజ్యంగా కాశ్మీరు ఉండవలెనని కోరుతున్నాము. అట్టి కోరికను ఢిల్లీ ఒడంబడిక సఫలం చేసింది. పూర్వపు ప్రభుత్వపు ఉప ప్రధాన మంత్రిగా నేను నిరూపింపబడెదనని పత్రికలలో ఒక వదంతి ప్రకటింపబడింది. కాశ్మీరు జాతీయమహాసభ నిరూపించిన ఆదర్శ లక్ష్యములను నేను సాధించకుండా అట్టి ఉద్యోగపదవి స్వీకరించను. ఇక కాశ్మీరు భవిష్యత్తు కాశ్మీర ప్రజల చేతులలోనే ఉంది.

హిందూ మహాసభ నాయకుల విమర్శలు

ఢిల్లీ, జులై 27. ఆ. భా. హిందూ మహాసభ అధ్యక్షులైన డా॥ యన్ బి. ఖేరుగారు నేడు బహిరంగసభలో మాట్లాడుతూ యిలా అన్నారు

కాశ్మీర్ రాజ్యాంగ అసెంబ్లీ కోరికలను పండిత నెహ్రూ ఆమోదించుటవల్ల జమ్మూకు లడక్‌కు అన్యాయంజరిగింది. కాశ్మీర్ మహారాజు మొదట జమ్మూకు మాత్రమే ప్రభువు అటుపిమ్మట కాశ్మీరును కొనుక్కుని ప్రభువైనాడు. అటుపిమ్మట లడక్‌ను జయించిదానికి ప్రభువైనాడు. జమ్మూప్రజలు, లడక్ ప్రజలుకూడా ఆ రెండు ప్రాంతాలుకూడా ఇండియాలో అంతర్భాగంగా ఉండాలని కోరడానికి హక్కుదారులై యున్నారు. కాశ్మీరులోనికి యితర ప్రాంతీయులువచ్చి స్థిరనివాసాలుఏర్పరచుకోరాదనేడంబడికకు మరతు న్యాయంగాలేదు. కాశ్మీరు నివాసులుమాత్రం ఇండియాలోని యితరప్రాంతాలకువచ్చి స్థిరావాసులు కావచ్చుననిమాత్రం అంగీకరిస్తున్నారు. కాశ్మీరుకు అధిపతిని ఎన్నుకోవాలి అనేటట్లయితే హైద్రాబాదు రాజ్యానికి నైజామును వంశపారంపర్యా రాజప్రముఖుగా ఉండడం అక్రమం "శ్రీ" తిరగతి సంస్థానాల కన్నింటికి రాజవంశాధికారం తొలగించాలి.

త్రితీయ ప్రపంచ సంగ్రామం పర్షియాలోనే ప్రారంభమౌతుంది

లండన్ అబ్జర్వర్ పత్రిక సూచన

లండన్, జులై 27 : యూరప్ ప్రపంచయుద్ధం బర్మనీ, యుగోస్లావియా, కొరియా, ఇండో-చైనాలలో ప్రారంభమయ్యే అవకాశంకంటె పర్షియాలోనే ప్రారంభమయ్యే అవకాశం హెచ్చుగా వున్నది' అని అబ్జర్వర్ పత్రిక నేడు వ్రాసింది.

గురువారం టెహరాన్‌లో జరిగిన సంఘటనలు కమ్యూనిస్టు పార్టీకి విజయమని చెప్పకూడదు పత్రిక ఇలా వ్రాస్తున్నది' 1. గతవారం టెహరాన్‌లో జరిగిన కొట్లాటలలో సుశిక్షితులను జనసమూహాలు బాహాటంగా పాల్గొన్నవి. కొట్లాటలవల్ల చెదిరిపోయిన తెగవారు వారు క్రమశిక్షణ, పట్టుదల పాటించారు విధి పోరాటాల్లో క్రమశిక్షణ పొంది ఆరితేరినవారు వున్నట్లు కనిపిస్తున్నది. ఇట్టి శిక్షణము ఇవ్వగల సంస్థ పర్షియాలో ఒక్కటూ లేదు కమ్యూనిస్టుపార్టీయే ఇలాగయినట్లయితే గతవారంలో జరిగిన సంఘటనలలో నిజం జయించినవారు పర్షియన్ కమ్యూనిస్టులని చెప్పాలి ఉత్తరోత్తరా విప్లవం తీసుకొని రావడానికి యిది ఒద్దికలు మాత్రమే ఈ వొద్దికలు జయప్రదమైనవి. మొసాదిక్ ప్రబలుడుగా వున్నట్లు పైకి కనబడినా నిజంగా ఆలోచనా యిదివరకుంటె చాలా బలహీనమైన స్థితిలో వున్నాడు. క్రొత్తగా శక్తిగల అతిగా తిరిగి అధికారంలోనికి వచ్చాడు. ఈ శక్తిని అతిగా గుర్తించలేదు కమ్యూనిస్టులు ప్రజాశక్తి పార్టీ కమ్యూనిస్టులు సన్నిహిత సంబంధంగలవారు ఇప్పుడు ఇరువురూ ఇప్పటికీ ఒకటిగా కనిపిస్తున్నది.

కార్పొరేషన్ ఉపఎన్నిక ఫలితం

మద్రాసు, జులై 28 : కార్పొరేషనుకు కిల్పాక్ డివిజన్‌నుంచి జరిగిన ఉపఎన్నికలో ఎం బాలసుబ్రహ్మణ్యమొదలియార్ గెల్చారు. వీరికి 1787 ఓట్లూ, ప్రత్యర్థి ఆర్. చెల్లయ్యనాయుడుగారికి 1558 ఓట్లూ వచ్చాయి ఒక ఓటు చెల్లలేదు. కమీషనరు సి నరసింహంగారు నేడు ఓట్లు లెక్కించి మొదలియార్ ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ డివిజన్లో మొత్తం 8860 మంది ఓటర్లలో 3646 మంది మాత్రమే ఓటుచేశారు.

ట్యునీషియా సమస్య సమితి సభలో చర్చకురాగల అవకాశం

భారతప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధానమంత్రి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జులై 28 : అక్టోబర్ 14 వ తేదీన ప్రారంభమయే సమితి సర్వసభ్య సమావేశంలో ట్యునీషియా సమస్యపై చర్చజరిగేట్లు చేయటానికి ఇండియా అవసరచర్యలు తీసుకుంటుందని ప్రధాని నెహ్రూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో వల్లడించారు. ఈ సమస్యపై చర్చించేనిమిత్తం ఆసియా దేశాల సమావేశాన్ని ఏర్పాటుచేసే అవకాశంలేదని పి. జి. కె. రెడ్డిగారి ప్రశ్నకు జవాబిస్తూ స్పష్టపరిచారు. "సమితి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి 11 ఆసియా-ఆరబ్ దేశాలు చేసిన కృషి విఫలమైనది కనుక, ఇంక ఏ చర్యలు తీసుకోదలచారు' అని రెడ్డిగారడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు.

"రెండుమూడు సం॥ల కిందట ఇండోనీషియా రాజ్యాలసభ జరిగినందువల్ల ఇప్పుడుకూడ అటువంటిది జరగాలని సభ్యులు అభిప్రాయపడుతున్నట్లున్నారు కాని ఇప్పుడు అటువంటి సమావేశమే జరిపితే, ఆసియా దేశాల్లోనే అనేకం దానికి హాజరుకావు. మరీ ప్రత్యేక ప్రాధాన్యతగల విషయాల్లో తప్ప అధికారిత్యా పాల్గొనటానికి ఎవ్వరూ ఇష్టపడరు" అని నెహ్రూ వివరించారు.

మాస్కోలో బ్రహ్మాండమైన విమాన ప్రదర్శనము

స్టాలిన్, మాలటావ్ మున్నగు ప్రముఖుల వీక్షణ

మాస్కో, జులై 27 : సోవియట్ వైమానిక దినోత్సవ సందర్భమున మాస్కో సమీపమున టషీనో విమానాశ్రయంలో బ్రహ్మాండమైన విమాన ప్రదర్శనాలు జరిగాయి. స్టాలిను, ఉపప్రధాని వి మాలటావ్, ఇతర పొలిట్ బూరో ప్రముఖులు ఈ ప్రదర్శనాలను వీక్షించారు అత్యంత ప్రవీణులైన వైమానికులు, స్త్రీలు పురుషులు మొదట ప్రదర్శనాలు చేశారు. తరువాత మిలిటరీ విమానాలు ప్రదర్శనలు చేశాయి. సోవియటు పైలట్లు అమెరికన్ విమానదళిచిహ్నాముకల ఒక అమెరికను విమానాన్ని పొరదోలుతూ వున్నట్లు ఒక పోస్టరును ప్రదర్శించినందుకు అమెరికన్ రాయబారి జార్జి కెన్‌మెన్ ఆక్షేపణ తెలిపాడని అమెరికను రాయబార వర్గానికి సన్నిహితులైనవారు తెలిపారు ఈ ప్రదర్శనానికి రావాల్సిందని తనకువచ్చిన ఆహ్వానమును కెన్‌మెన్ నిరాకరించాడని తెలుస్తున్నది.

స్కూలు భవనాలకు ఆస్తిపన్ను

చెన్నపట్నం, జులై 28. పాఠశాలలకు వినియోగించే భవనాలకు ఆస్తిపన్ను లేకుండా చేయడానికి ప్రభుత్వం నిరాకరించింది. మద్రాసు ఎయిడెడ్ సెకండరీస్కూళ్ళ మేనేజర్ల అసోసియేషన్‌వారు ఈ మినహాయింపు కోరారు.

గంటల పంచాంగం

వందన సంవత్సరి శ్రావణ శు॥ సప్తమి 1952 సం॥ జూలై 29 మంగళవారం
మం॥ సప్తమి సా 7-10 చిత్ర సా 6-14
వర్జ్యం రా 12-0 ల 1-39 కు.
శు॥ అష్టమి జూలై 30 బుధవారం
బు॥ అష్టమి సా 7-11 స్వా సా 6-57
వర్జ్యం రా 12-38 ల 2 9 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన పరపరి
యప్రియము తన మనంబున కగు దా
వొరులకు నవిపేయకునికి పరాయణము
పరమధర్మపథము కెల్లన్.(మహాభారతము)

వందన సం॥ శ్రావణ శు॥ సప్తమి
మంగళ వారం

ఈ జిప్టు

ఈజిప్టురాజు ఫరూక్ రాజ్య పరిత్యాగం చేయవలసిన పరిస్థితులు క్రిందటి పది సంవత్సరాలుగానూ వుంటూ నే వున్నవి రెండవ ప్రపంచ సంగ్రామం ముమ్మరంగా సాగుతూవున్న రోజుల్లో ఆఫ్రికాలో 'శత్రు' సేనలు బ్రహ్మాండమైన విజయాలను సాధించుతూవున్న రోజుల్లో కైరోలోని రాజభవనంపై బ్రిటిష్ సైనిక దళాలు ముట్టడి జరిపి ఈజిప్టు మంత్రి మండలిని మార్పు చేయవలసిన అవసరం ఏర్పడింది. ఫరూక్ రాజు బ్రిటిష్ టాంకులకుగాని లొంగి రాలేదు. ఇక 1936 కు పూర్వం ఈజిప్టుపై బ్రిటన్ దాదాపు సర్వాధికారాన్ని చలాయిస్తున్న రోజుల్లో ఈజిప్టు రాజులు ఎప్పుడూ బ్రిటిష్ అధికారంతో లాలూచి అవుతూ జాతీయోద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తూనే వచ్చారు. ఈజిప్టు రాచరికం ప్రజాభిమానాన్ని ఎన్నడూ చూరకొనలేదు. ప్రజా సామాన్యానికి రాచరికం కంటకప్రాయమైంది. నిష్కల్మషమైన, యథార్థమైన ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనకు ఈ రాచరికం తీవ్రప్రతిబంధకంగా వుంటూనే వున్నది. రాజు రాజ్యాంగబద్ధుడై ఉండడానికి భదులు అసలు రాజ్యాంగమే రాజుకు బద్ధమై ఉండవలసిన పరిస్థితులు ఏర్పడినవి. కనుకనే ఫరూక్ రాజు రాజ్యాన్ని పరిత్యజించాడన్న వార్తకు ప్రజలు విచారానికి బదులు, సంతోషాన్ని వెల్లడించారు

ఎన్నికలలో విశేషమైన మెజారిటీని సంపాదించిన వాఫ్ద్ పార్టీని అధికారంనుండి తొలగించి తన అదుపు ఆజ్ఞల్లో ఉండే ప్రభుత్వాన్ని స్థాపించేందుకు ఫరూక్ రాజు క్రిందటి అయిదారుమాసాలుగా ప్రయత్నిస్తూ వచ్చాడు. ఆఖరికి పార్లమెంటును కూడా రద్దుచేసి వేశాడు. ఎంత ప్రయత్నించినా నాలుగు మాసాల పాటైనా స్థిరంగా వుండగల మంత్రి వర్గాన్ని ఏర్పరచుకోలేకపోయిన ఫరూక్ రాజుకు దేశం వదలిపోవడం కంటే అన్య మార్గం లేదు. ఈజిప్టు రాజకీయాల్లో వచ్చిన ఈ మార్పు సైనికప్రమేయం లేకుండా వచ్చివుంటే ఈజిప్టు భవిష్యత్తే గాక, మధ్యప్రాచ్య భవిష్యత్తే మహోజ్వలంగా ఉండేవి. ఆ ప్రాంతంలో ఇటీవలి సంఘటనలను గమనించితే అలాంటి ఆశ ఏర్పడడం లేదు.

ఈజిప్టును చూచి పర్షియాలోనూ సైనికవిప్లవాన్ని సాగించడానికి ప్రయత్నాలు జరిగినవి సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి జాతీయవాదం చేసిన ప్రయత్నాలను వమ్ము చేయడానికి ప్రతికూలపక్షాల వారు ఇప్పటికీ ప్రయత్నిస్తూనే వున్నారు. మధ్యప్రాచ్య దేశాల దుస్థితికి ప్రధాన కారణం ఈ రాజకీయపక్షాలకు ప్రజా సామాన్యంతోగాక విదేశప్రభుత్వాలతో ఎక్కువ సంపర్కం ఉండడమే ఈ రాజకీయ పక్షాలు బ్రిటన్, అమెరికా, రష్యా అభిమానాలను పొంది ఆ దేశాల సహాయంతో తమ దేశ రాజకీయాలను సాగిస్తూ వున్నవి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా క్రొత్తగా వచ్చిన ప్రభుత్వం రష్యాకు అనుకూలమా? అమెరికాకు అనుకూలమా? బ్రిటన్‌కు అనుకూలమా? అన్న ప్రశ్నే తప్ప దేశీయులకు అనుకూలమా ప్రతికూలమా అన్న ప్రశ్నే ఉత్పన్నంకావడం లేదు అంటే ఈ మధ్యప్రాచ్య రాజ్యాలు ఇప్పటికీ పాశ్చాత్య అగ్ర రాజ్యాల ఆటవస్తువులుగా మాత్రమే వుంటున్నవి.

ఈజిప్టురాజు ఫరూక్ రాజ్య పరిత్యాగానికి ఆయన బ్రిటిష్ ప్రతికూలవైఖరి ప్రధాన కారణమై యుండవచ్చుననే సందేహం లేకపోలేదు. ఏమైనా ఫరూక్ రాజు రాజ్యపరిత్యాగం చేయడంవల్ల ఈ జిప్టులోని ప్రతీపశక్తులకుగల ప్రధాన ఆస్త్రం తొలగిపోయింది ప్రధాన ఈజిప్షియన్ పత్రికలు గత వారం సంఘటనపై వెల్లడించిన అభిప్రాయాలను గమనించితే ఈ జిప్టు అభివృద్ధికి తీవ్ర అవరోధంగా వుంటున్న ఒక దుష్టశక్తి తొలగిపోయినందుకు ఈజిప్షియన్ ప్రజలు విపరీతమైన సంతృప్తిని వెల్లడిస్తున్నట్లు స్పష్టమౌతుంది.

ఫరూకు రాజు రాజ్యపరిత్యాగం చేయడంతో ఈజిప్టు ప్రమాదాలను గడచి గట్టెక్కిందని చెప్పడానికి వీల్లేదు దేశంలో సైనిక పరిస్థితి ఏర్పడేందుకు ఇప్పటికీ అవకాశం వుంది. ఈజిప్టులో కలిగే పరివర్తనల ప్రభావం ఆరబ్ రాజ్యాలన్నింటిపై నా వుంటుంది. ఆరబ్‌లీగ్ వ్యవహారాల్లో ఈ జిప్టు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది ఆరబ్‌లీగ్ భవిష్యత్తేగాక ఆరబ్ రాజ్యాలన్నింటి భవిష్యత్తు కూడా ఈజిప్టు భవిష్యత్తును ఆధారం చేసుకునే వుంటుంది. ఫరూక్ రాజును రాజ్యభ్రష్టుని చేయడంలో ప్రధానభూమికను నిర్వహించిన మెహర్‌పాషా వఫద్ పార్టీ నాయకులతో కూడా సంప్రతింపులు జరిపి దేశంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను తొలగించి సుస్థిర రాజ్యాంగవ్యవస్థను ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నారు ఈజిప్టులోని రాజకీయ పక్షాలన్నీ కూడా సమైక్యంగా పని చేస్తేనేగాని ఈజిప్టును, ఆరబ్ ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు తృప్తికరం గానూ, శాశ్వతంగా పరిష్కారం కావు

ఆంధ్ర వ్యాయామ కళాశాల

ప్రిన్సిపాలుగా ఎ. కె. సింగ్ నియామకం

విజయవాడ, జులై 27: ఆంధ్ర వ్యాయామకళాశాల ప్రధానాచార్యుడుగా మద్రాసులోని సై. ఎం సి ఏ. వ్యాయామకళాశాల ఉపప్రధానాచార్యుడు ఎ. కె సింగ్ నియమితులైనారు. కళాశాల ప్రారంభోత్సవం ఆగస్టు మొదటివారంలో జరుగుతుంది.

కళాశాలలో స్థానాలను 100 నుంచి 150 కి పెంచనివ్వవలసిందిగా నిర్వహణకమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికి తాత్కాలికంగా 160 దరఖాస్తులను ఎంచివున్నారు.

ఆమ్మకాలపన్ను పద్దుకు అసెంబ్లీ ఆమోదం

విమర్శలకు మంత్రి పట్టాభి రామారావుగారి సమాధానం

మదరాసు, జులై 28. డిమాండ్లపై ఓటింగ్‌కు నిర్ణయించిన ఆఖరురోజు ఇవ్వాళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల అనంతరం సేల్సుటాక్సు డిమాండుపై చర్చ కొనసాగింది.

ప్రసంగంలో శ్రీ కే యం. సీత (మల్లాపురం- ముస్లింలీగు) మాట్లాడుతూ సేవలను సేల్సుటాక్సునుండి మినహాయించాలనీ, చిల్లర వర్తకులకు పన్నువిధింపు ప్రమాణమును కనీసం రు 20 వేలకు పెంచాలనీ, వర్తకుల ఎడల ఉద్యోగులు మర్యాదగ ప్రవర్తించాలని సూచించారు.

శ్రీ వి. వి. రామస్వామి (విరుద్ధనగర్- స్వతంత్ర). ఈ రాష్ట్రంలో సేల్సుటాక్సు తొండముదిరి ఊరవిల్లి అయినట్లుగ వుంది. అనేక వస్తువుల వ్యాపారస్థులు మినహాయింపులు కోరుతున్నారు. కనుక ముఖ్యమంత్రి వర్తకుల సమావేశం జరిపి సేల్సుటాక్సు అమల్లోగల చిక్కులను పరిశీలించి ఓప్పందమునకు రావటం మంచిది.

శ్రీ యం. గంగప్ప (బళ్ళారి స్వతంత్ర): బళ్ళారిలో కమిషన్ వ్యాపారస్థులు సేల్సుటాక్సువల్ల ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఈపన్ను నుండి మినహాయించాలి. దూదివ్యాపారస్థులనుండి సేల్సుటాక్సు వసూలు చేయకూడదు. ఏ జిల్లావారిని ఆ జిల్లాలో కమర్షియల్ టాక్సు ఉద్యోగులుగ వేయగూడదు. కమిషన్ వ్యాపారుల విజ్ఞప్తిని సుముఖంగా పరిశీలించాలి.

శ్రీ ఎస్. జయరామరెడ్డి (అరుప్పుకోట-కాంగ్రెసు): వేరుశెనగ నుండి కొనుగోలు పన్ను కూడ పనూలు అవుతోంది. తరువాతి ఈ పన్ను మదరాసస్తుంది. కాని వర్తకులకు చిక్కులు ఎక్కువగ వున్నాయి. ఒకచోట పన్ను వేయటం గురించి ప్రభుత్వం పరిశీలించుట మంచిది. కుటీర పరిశ్రమలను సేల్సుటాక్సు నుండి మినహాయించుట అవసరం. ఈ విషయాన్ని కూడ ప్రభుత్వం పరిశీలించాలి. కమిషన్ దార్లుకొనేవారినుండి, అమ్మేవారి నుండి కమిషన్ పొందుతున్నారు. కాని చట్టం ననుసరించి ఒక కమిషన్ నే తీసుకోవచ్చును. కనుక వీరిని కూడ మామూలు వర్తకుల వలెనే పరిగణించాలి.

శ్రీ పి, ఎస్. రామచంద్రరావు [కొవ్వూరు-కమ్యూనిస్టు] ఆహార పదార్థములు, చేనేత వస్త్రాలకు పన్ను నుండి మినహాయించాలి. చిల్లర వర్తకులకు చట్టం వలన ఇబ్బంది లేకుండా చూడాలి. జూటు వ్యాపారస్థులు సేల్సుటాక్సు చెల్లించకుండా ఇతర రాష్ట్రాలవారు బాసు పడుతున్నారు. కాని ఇక్కడ ఇతర రాష్ట్రముల కంపెనీ కమిషన్ ఏజంట్లమీద సేల్సుటాక్సు పడుతోంది. ఇతరరాష్ట్రాలవారు ఈ పన్ను నుండి తప్పించుకోకుండా చర్యలు తీసుకోవాలి పొగాకు పన్ను వలన పేదవారు చాల బాధ పడుతున్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ తెన్నేటివిశ్వనాధంగారు ప్రసంగిస్తూ ఇల్లూ అన్నారు గుర్రం పందెములు వుంది. జూదము ఆడటమును తీసివేస్తా మని ఒకప్రకటన వెలువడింది. జూదములే నిదే గుర్రపందెములు విఫలమౌతుంది: కనుక ఈవిషయమై దేశం అంతకు ఒక పద్ధతిని అమలు జరిపిన బాగుంటుంది.

ముఖ్యమంత్రి మా అభిప్రాయ మేమి టని అడుగుతున్నారు.

పందెం మంచిదే, జూదం చెడ్డది. జూదం లేకుండా గుర్రపందెములలో రంజంలేదు. చిన్నచిన్న విషయాలకు కూడ వేదాంతమును చొప్పించటం మంచిదికాదు. కొన్ని విషయాలలో సమాధానంపడటం అవసరం అవుతుంది సేల్సుటాక్సు ట్రిబ్యునల్ ఒకచోట కాకుండా వివిధ ప్రాంతాలలో తిరుగుతూవుండాలి. ట్రిబ్యునల్‌కు అధికారములను విస్తృతం చేయుట అవసరం కమర్షియల్ డిపార్టుమెంటుకు రివిన్యూనుండి ఎక్సైజునుండి సిబ్బంది నియమించుట వలన చిక్కుగవుంది. అశాంబెన్సీ తెలిసినవారిని నియమించుట అవసరం. వర్తకులను సమావేశపరచి సేల్సుటాక్సు అమల్లోచిక్కులు గురించి, పన్ను విధింపు విధానం ఒకచోట విధించాలా చాలచోట్ల విధించాలా అనే విషయమును కూడా చర్చించాలి పన్ను ఎగవేతల గురించి ట్రిబ్యునల్ ఏమి అభిప్రాయ మిచ్చారో తెలియగు సేల్సుటాక్సు అప్పిలెటు ట్రిబ్యునలు నివేదికలను సభ్యులకు అందజేసిన చాల ఉపయోగంగా ఉంటుంది. కమిషన్ ఏజంటు అంశే ఎవరో చట్టంలో ఖచ్చితంగా నిర్వహించాలి ఆహారధాన్యములపై సేల్సుటాక్సును రద్దు చేయుటఅవసరం. ప్రజలంతా అందుకు వ్యతిరేకంగా వున్నారు.

ముఖ్యమంత్రి ప్రజలు అన్నిరకాల పన్నులకు వ్యతిరేకంగా వుంటారు.

ముఖ్యమంత్రి ప్రజలు పన్నులన్నిటికీవ్యతిరేకంగాఅనటంమంచిదికాదు పన్నులుకూడ మాలో ఎవ్వరూ అనలేదు. ఎవ్వరు అనరుకూడాను. ఆహారపదార్థములమీద సేల్సుటాక్సు తీసివేసినా ఈపన్నుక్రింద ఆదాయం తగ్గరు కమర్షియల్ టాక్సు సిబ్బంది నిసంస్కరించి సదాదాయం మంత్రిగారు అన్నట్లు 18 కోట్లవరకు వస్తుంది. సేల్సుటాక్సును కామధేనువు అన్నారు. కామధేనువు అపూర్వపు ఆర్థికమంత్రితో పోయిందనుకున్నాను. కాని ఈ మంత్రికూడ కామధేనువును వదలలేదు. మంచిదే కాని కామధేనువును పితికేవారు జాగ్రత్తగ వుండాలని కోరుతున్నాను

అత్యవసర ఆహార పదార్థాలపై సేల్సుటాక్సు రద్దుచేస్తామని ప్రభుత్వం ప్రకటించాలన్నారు

మంత్రిగారి సమాధానం

చర్చకు సమాధానం ఇస్తూ ఇల్లా అన్నారు చర్చలో 18 మంది సభ్యులు పాల్గొన్నారు వారి సూచనలను శ్రద్ధగ గమనిస్తాం. ఆదాయంతో పోలిస్తే ఈ డిపార్టుమెంటునిమీద ఖర్చు అయ్యేది చాల స్వల్పం. లోపాలు లేకుండా ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది. విశ్వాధారంగారు చాల నుంచి సూచనలు చేశారు వానిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈడిపార్టుమెంటుకు రివిన్యూ ఎక్సైజ్ శాఖలనుండేగాక ఇతర డిపార్టుమెంటులో అనుభవంగలవారిని తీసుకుంటున్నారు.

అప్పెలెటు ట్రిబ్యునల్ రివిన్యూ బోర్డుకు అధీన సంస్థ కాదు. రివిన్యూ బోర్డుకు దానిపై ఏ అధికారం లేదు అది స్వతంత్రమైన సంస్థ.

విశ్వాధారం.-ట్రిబ్యునల్ సభ్యులను ఎవరు నియమిస్తారు.

మంత్రి:-హైకోర్టు జడ్జి నియామకములను ప్రభుత్వం చేస్తుంది అంత మాత్రంచేత హైకోర్టు స్వతంత్ర సంస్థ కాదంటారా?

సేల్సుటాక్సు ట్రిబ్యునల్ చట్టంలో కొన్ని లోపాలు వున్నాయి. ఒక జడ్జి కేసులను పరిపాలన చేయటంకు వీలుగ సేల్సుటాక్సు ట్రిబ్యునల్ చట్టమును సంస్కరించుట గురించి ప్రభుత్వం యోచిస్తున్నది.

పొగాకు పన్ను క్రింద యెక్కువ మదరాసాధించుట గురించి రివిన్యూ బోర్డు పరిశీలిస్తున్నది.

ఆహారపదార్థములపై సేల్సుటాక్సును గురించి పలువురు సభ్యులు ప్రస్తావించారు. శ్రేయోరాజ్యంలో ప్రభుత్వానికిఆదాయం లేనిదే పని ఏమీజరగదు. సేల్సుటాక్సు రాష్ట్రమునకు ప్రధాన ఆదాయమార్గం. ఈ పన్నును మినహాయించిన సుమారు రు 4 కోట్లు నష్టం వస్తుంది. కనుక ఇప్పుడు ప్రభుత్వం ఆహార పదార్థములను సేల్సుటాక్సునుండి మినహాయించే స్థితిలో లేదు. కెడిపోయే పదార్థములకు ఎక్కువ సౌకర్యాలు ఇవ్వబడ్డాయి హోటలు వ్యాపారంలో 50% లాభంవుంటుంది. కనుక కొద్దిపన్నును చెల్లించుటవలన కష్టం కాకూడదు. ప్రతికలపై పన్ను తీసివేయుటలో ఈ ప్రభుత్వానికి ఏమీ అధికారంలేదు.

సింగిల్ పాయింటులో పన్ను వేయాలని పలువురు సూచించారు. పలుచోట్ల పన్ను వసూలు పద్ధతి మంచిదనే చాల రాష్ట్రాలు అభిప్రాయ పడ్డారు. సింగిల్ పాయింట్‌గ పన్నుగ మార్చుటవలన ఆదాయం తగ్గుతుంది. కనుక ఇప్పుడు సింగిల్ పాయంటు పన్నుగ మార్చటం వాంఛనీయం కాదు.

కుటీర పరిశ్రమలకు ఇబ్బంది కలుగచేయటం మా ఉద్దేశ్యంగాదు. చేనేత వస్త్రములకు కొంతి మినహాయింపు ఇవ్వబడింది. ప్రస్తుత పరిస్థితులలో అంతకుమించి చేయకల్గింది ఏమీలేదు.

ప్రత్యేకమైన కష్టాలు ఏమైనా వుంటే ప్రభుత్వానికి తెలియబర్చిన ప్రభుత్వంపరిశీలించి తగు చర్య తీసుకుంటుంది. చేపలకు పన్ను భారమును తగ్గించుట గురించి పరిశీలించగలము. పరిపాలన లోపములు ఏమైనావుంటే ప్రభుత్వం తగు సవరణలు చేయగలదు.

సేల్సుటాక్సునుసింగిల్ పాయంటుగ మార్చుటకు ఇప్పుడు అనుకూల పరిస్థితులు లేవు కనుక మార్పు చేయుటకు వీలులేదు.

కమిషన్ ఏజంట్లకు ఇబ్బందులు వుంటే తెలిపిన ప్రభుత్వం పరిశీలించి తగుచర్య తీసుకుంటుంది.

గుర్రపుపందెములు గూర్చి శ్రీ విశ్వనాధంగారి అభిప్రాయాలను మనస్సులో వుంచుకొని ప్రభుత్వం నిర్ణయానికి రాగలదనిచెప్పి కోతతీర్మానమును ఉపసంహరించుకోవలసిందిగ కోరారు.

సంజాయిషీ తృప్తికరంగలేనందున ఉపసంహరించుకో జాలనని శ్రీ వినాయకం అన్నారు.

కోతతీర్మానమును ఓటుకుపెట్టగా వీగిపోయింది. అంత సభవారు సేల్సుటాక్సు డిమాండును ఆమోదించారు.

టోకియో, జులై 27 జపానీస్ స్థావరాలను, సౌకర్యాలను కామన్ వెల్తు సేనలు ఉపయోగించుకొంటూ వుండడానికి ఒక తాత్కాలికమైన కంట్రాక్టు చేసుకొన బ్రిటన్ జపాను అంగీకరించాయి.

జపానీస్ సౌకర్యాలను కామన్ వెల్తు సేనలు ఉపయోగించుకొనదగిన కాలం నేటితో సమాప్తమైంది

నేపాలు మహారాజా స్వతంత్రాధికారం వహిస్తాడా?

నేపాలు మంత్రివర్గ క్లిష్టపరిస్థితి

ఖాట్మాండు, జులై 27. నేపాలు మంత్రివర్గములోని ముగ్గురు కాంగ్రెసు పక్ష మంత్రులు రాజీనామాయిచ్చారు. యిప్పుడు రు మంది మంత్రులే ఉన్నారు. ప్రధానమంత్రి, ఇంకా ముగ్గురు కాంగ్రెసు పార్టీలో నుంచి బర్తరఫు చేయబడ్డారు నేపాలు కాంగ్రెసు పక్షములో కలిగిన యీ విచ్ఛేదములను పార్టీ ప్రముఖులు రమలో తాము స్వయంగా సమన్వయించుకొని సమాధానపడనియెడల, మంత్రివర్గ మును తొలగించి నేపాలు మహారాజాగారే స్వతంత్రాధికారం వహించి పరిపాలన సాగించవలసి ఉంటుంది. అట్టి అవసరానికి తగిన సన్నాహాలు కూడా జరుగుతున్నాయని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాన మంత్రిని పిలిపించి మహారాజాగారు నిన్న సాయంకాలము 3గం॥కు మాట్లాడిరి. త్రిభువన మహారాజా గారి నిర్ణయం ప్రధానమంత్రికి సాయంత్రము 6-30 గం॥కు తెలియజేయబడింది

భిన్నకక్షుల సమాధానానికి ఆఖరు ప్రయత్నము శనివారం రాత్రి జరిగింది. నేపాలు కాంగ్రెసు ప్రెసిడెంటయిన బి. పి. కోయిరాలా గారు మంత్రియైన యం. పి. కోయిరాలా గారితో సంభాషించారు కాని ఫలితం కన్పించలేదు.

నేపాలీ మంత్రుల రాజీనామా అంగీకారం

ఖట్మాండు, జులై 27: నేపాలీ కాంగ్రెసు తాలూకు ముగ్గురుమంత్రుల రాజీనామాను అంగీకరించిన అనంతరం నేపాల్ రాజు త్రిభువన్, ప్రధాని శ్రీ కోయిరాలాను ఆ పదవిలో నే వుండి, పనిసాగిస్తూ వుండవలసిందిగా కోరారు.

ఈ సందర్భంలో రాజభవనంనుంచి వెలువడిన ప్రకటనలో, రాజుగారి భావాలు ఈలా వ్యక్తం చేయబడినాయి. ప్రభుత్వంనుంచి, సువర్ణ షంషేర్, ఎస్. పి ఉపాధ్యాయ, గణేశ్ కూన్‌సింగ్‌లు రాజీనామా ఇచ్చినందుకు ఎంతో విచారిస్తున్నాన. ఈ రాజీనామాలనుసరించి ప్రధాని కోయిరాలాతో చర్చించాను. నేపాలీ కాంగ్రెసు వ్రాసిన ఉత్తరం నాకు అందింది. దానినిగూర్చి ప్రధాని అభిప్రాయాన్ని తెలుసుకున్నాను.

ప్రధాని కోయిరాలా సిఫార్సును అనుసరించే త్రిభువన్ రాజు ఈ ముగ్గురి రాజీనామాలను అంగీకరించారు. ఈ రాజీనామాలను అంగీకరించవలసి వచ్చినందుకు విచారిస్తూ, నేపాలి కాంగ్రెసు దేశంలో సౌష్టవమైన ప్రభుత్వాన్ని నెలకొల్పగలదని ఆయన ఆశించారు

నేపాలు ప్రభుత్వం నేడు 80 మందికి పైగా సెక్యూరిటీ ఖైదీలను వదిలిపెట్టింది. వీరిలో చాలామంది విద్యార్థులు తక్కువ జీతంగల గవర్నమెంటు ఉద్యోగుల సమ్మె సందర్భంలో వీరు అరెస్టు చేయబడ్డారు. ఆ సందర్భంలో పోలీసుల అత్యాచారాలను గూర్చి గూడా విచారించడానికి ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని వేసింది.

నేపాలులో ఖట్మాండు, ధాన్గాం, పటాన్, బనేపా, రూలిఖేల్, బువాకోట్ మొదలైన ప్రాంతాల్లో కార్మికులు సమావేశమై నేపాలీకాంగ్రెస్ కార్యవర్గం తీర్మానాన్ని ఖండిస్తూ, ప్రధాని శ్రీ ఎం. పి. కోయిరాలాను బలపరుస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

నేపాలు కొండప్రాంతాలలో హాకీములు, అంశే, జిల్లా మేజిస్ట్రేటులు, దొంగలకు, దోపిడీగాళ్లకు, చెడరిస్టులకు తోడ్పడుతున్నట్లున్నా, ప్రజలు భయభ్రాంతులై, ఇండియాలోకి పారిపోతున్నట్లున్నా, ఒక ప్రకటన చేస్తూ, శ్రీ భద్రకాళీమిశ్రా, రాజా త్రిభువన్‌ను, ప్రజలకు ఒక్క విజ్ఞప్తి చేయవలసిందని కోరారు రాజుగారి లో ప్రజలకు మంచి విశ్వాసంవుంది. ఆయన ఒక్క ప్రకటన అక్కడ ఎంతో పని అయినా చేస్తుంది అని శ్రీ మిశ్రా ఈ ప్రకటనలో అన్నారు

కొరియా యుద్ధఖైదీల పరటా

ఒప్పందంలో నిర్వచనానికి కమ్యూనిస్టుల సమ్మతి: తటస్థ పరిశీలకుల నిర్ణయం

పాన్‌ముంజాన్, జులై 28.— కొరియా యుద్ధవిరమణ ఒప్పందపు తాత్కాలిక ముసాయిదాలోని 50 పేరాలకు ఉభయపక్షాల ప్రతినిధులు నేడు అంగీకరించారు. వివాదాంశాలలో ప్రధానమైన యుద్ధఖైదీల పరటాను నిర్వచిస్తున్న 51 వ పేరాలోని భాషకు కమ్యూనిస్టులు అంగీకరించారు. అయితే ఆ నిర్వచనానికి ఎత్తి రాజ్య ప్రతినిధులు చెపుతున్న అర్థానికి మాత్రం అంగీకరించటంలేదు.

యుద్ధవిరమణ అనంతరం ఏర్పడే తటస్థపరిశీలకుల సంఘంలో స్వీడన్, స్విట్జర్లాండు, పోలెండు, చెకోస్లవేకియాలను నియమించటానికి ఉభయ ప్రతినిధులూ అంగీకరించారని ఒకఅధికార ప్రకటన తెలుపుతున్నది. ఈ తటస్థ సంఘంప్రస్తావన తాత్కాలిక ఒప్పందంలోని 7 వ పేరాలో చెప్పబడ్డది.

వాఫ్ద్ నాయకులకు మెహర్‌పాషా పిలుపు

(1-వ పేజీ తరువాయి)

ఊపనికొస్తాయ గిసిన అనంతరం దాన్ని తిరిగి రద్దుచేసి దేశంలో ఎన్నికలు పెడతారని భావించబడుచున్నది అయితే, ఊరికెన్సీ కౌన్సిల్ విషయమై ధార్మికమైన చిక్కులు ఎన్నో వున్నాయి వాటిని సూచ్చి ప్రధాని అలీ మెహర్ పాషా ఈజిప్టు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డా॥సర్ హెరిపాషాతో చర్చలు జరిపారు.

ఈ ఒక్క రీజెన్సీ కౌన్సిల్ వ్యవహారంలో నేగాక, రాజ్యాంగ విషయం కంగాగూడా అతి సంకట స్థితిని ప్రధాని అలీమెహర్ ఎదుర్కొనవలసి వస్తున్నది 1923 లో వ్రాసిన ఈజిప్టు రాజ్యాంగం ప్రకారం రాజు రాజ్య పరిత్యాగంచేస్తే ఏమీలేదు ఇప్పుడు ఈ విషయమై చర్చలు జరపడానికే, ఈయన దేశంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులను పిలిపిస్తున్నారు. అప్పుడు ఈవిషయమై ఆయన సాదృశ్య పార్టీ నాయకులు ఇబ్రహీం అబుల్ హాదీపాషాతోను, లిబరల్ కాన్స్టిట్యూషనల్ పార్టీనాయకుడు హుస్సేన్ హైకౌల్ పాషాతోను చర్చలు జరిపారు.

ఈజిప్టు రాజు ఫరూక్ రాజ్య పరిత్యాగాన్నిగూర్చి ఒక రెండు పత్రికలుతప్ప, ఇతర పత్రికలు ఎట్టి వ్యాఖ్యానాలనుగాని చేయలేదు. ఈ వ్యాఖ్యానాలు చేసినవాటిల్లో ఒకటి, ఆల్ మిస్రీ, ఈ విధంగా వ్రాసింది. "ఫరూక్ పట్టి నిరంకుశుడు; క్రిందు మీదు తెలియకుండా వ్యవహరించే రకం" అందుచేతనే అతనికి ఇట్టిపని జరిగింది." ఆల్ అక్బార్ అనే పత్రిక గూడా ఇదేవిధంగా వ్రాసింది.

ఈజిప్టులో, ఈ విప్లవాన్ని ఎట్టి రక్తపాతంలోనుఅవసరం లేకుండా నడిపించిన మహమ్మద్ నజీబ్ పూర్వం రాజు తనకు ఇచ్చిన ఫీల్డుమార్షలు బిరుదాన్ని త్యజించి, తన పూర్వపు జనరల్ బిరుదాన్ని వుంచుకున్నారు నేడు ఈయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ తన ఉద్యమానికి, రాజకీయాలకు ఎట్టి సంబంధమూ లేదన్నారు సైన్యాలలో సంస్కరణలు, దేశపరిపాలన యంత్రాంగంలో సంస్కరణలు దేశంలో రాజ్యాంగంఖచ్చితంగా అమలు జరపబడటం ఇవే మేము కోరే విషయాలు. ఇంతకు మించిన తక్కిన విషయాలన్ని రాజకీయ వేత్తలు చూసుకోవలసినవి అని ఆయన పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

దేశంలో వున్న ప్రభుత్వ స్వరూపంలో గూడా ఎట్టి మార్పువుండదు పూర్వంలాగే చట్టబద్ధమైన రాజరికమే ఇప్పట ప్రభుత్వం నెరపుతుంది అని ఆయన చెప్పారు.

అయితే ఈజిప్టు జాతీయ ఆశయాలు నెలలోయ వికృతి, నూడాన్ రాజరికం, వీటి విషయమై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా, ఆ వ్యవహారం ఈజిప్టు ప్రభుత్వానికి సంబంధించింది. అని ఆయన బదులుచెప్పారు. ఈ విలేఖరిమధ్య ప్రాచ్యరక్షణ పథకాన్నిగూర్చి ప్రశ్నించగా, అది గూడా రాజకీయ విషయమే; దాన్ని గూర్చి ఎట్టి ప్రత్యుత్తరం ఇచ్చేస్థితిలో మేములేము అని ఆయన అన్నారు. ఇజ్రేయల్ విషయంలో ఈజిప్టుసఫారి ఏమన్నా మారుతుందా అని అయన్ను ఈ విలేఖరి అడిగాడు. పాలస్తీనా యుద్ధంలో జనరల్ నజీబ్ మూడుసార్లు గాయపడ్డారు. ఈ విషయమై ప్రశ్నించగానే, ఆయన. ఇదిగూడా రాజకీయమైన సమస్యేనని, దాన్ని ఈజిప్టు ప్రభుత్వం పరిష్కరించ వలసిందేనని జబాబుచెప్పారు.

ఇవ్వాళ్టే జనరల్ నజీబ్ అలగ్జాండ్రియానుంచి కైరోకి వచ్చారు. ఆయన రాకకు సంతోషాన్ని నెలిబుచ్చుతూ, ఈజిప్షియన్ సైన్య నివాసలన్నీ జయజయధ్వానాలు చేశాయి. సైన్యంతాలూకు వారు, జీపుల్లోను, కారుల్లో, కొయిరో అలగ్జాండ్రియాలలో తమ గ్రామ ప్రజలను శాంతియుతంగా వుండవలసిందని కోరుతూ నే వున్నారు

ప్రధాని అలీమెహర్ పాషా సైన్యం ఆశయాలను అమలుజరపడంలో తిమతోసహకరించి పనిచేస్తున్నట్లు జనరల్ నజీబ్ నేడు వ్యక్తంచేశారు. ప్రధాని అలీ మెహర్ పాషా ఆయన అరెస్టు చేయబడినట్లు జనరల్ నజీబ్ తనకుచెప్పినట్లు వ్యక్తంచేశారు. దేశం నుంచి ఏకోటు కదిలినా, దాన్ని ఆపవలసిందని, ఏ విమానం కదిలినా, దానినిఅరికట్టవలసిందని, మిలటరీకమాండ్ అనుమతిపత్రం వుంటే నే అట్టివాటిని కదలనీయవలసిందని, ఈజిప్టుసైన్యం నేడొక ప్రకటన చేసింది. ఈజిప్టు వదిలిపోతున్న ఎవరి పేర్లయినాసరే, అందుకు ఒక ఆరుగంటలకు ముందుగా తమకు ఒక జాబితాగా సమర్పించవలసిందని గూడా ఈ సైన్యం అన్నిపడవ కంపెనీలను, విమానం కంపెనీలను కోరింది. దేశం నుంచి బయటకు వ్యక్తులు సూసుకుపోగల మార్గాలన్నికౌ అదలలో వుంచబడినాయి

ప్రభుత్వం రాజకీయ ఖైదీలను 264 మందిదాకా వదిలింది ఇంకా 34 మంది నిర్బంధంలో వున్నారు. అంతేగాక, దేశంలో పెలవల జాబితాను గూడా మార్చింది. ఈ జాబితాలోంచి ఫరూక్ రాజు జన్మదినం, మార్దాభిషేక దినం అన్వీ తొలగించబడ్డాయి.

9 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ స్థాపన

(2-వ పేజీ చూడుడు)

గిస్తూ ఒక్క సంఘమును నియమించి నాయకులతో సంప్రదించి కార్యవిధానం నిర్ణయించాలని చెప్పారు

శ్రీ శర్దన్నగౌడ్ రాయలసీమ ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు వ్యతిరేకం కాదని శ్రీబాగ్ ఒడంబడికను అమలుజరిపిన అనుమానములకు తావు వుండదని అన్నారు.

శ్రీ యం వెంకటసుబ్బారెడ్డిగారు సోషలిస్టుపార్టీ లిరపున మాట్లాడుతూ మదరాసులేని రాష్ట్రనిర్మాణమునకు ఆక్షేపణవుండ నవసరంలేదన

ఉస్మానియా మార్పు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

విశ్వవిద్యాలయసంఘాలకే మీసంబంధంలేదని

హైదరాబాదు ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, జులై 26: ఉస్మానియా విశ్వవిద్యాలయ యాజమాన్యం కేంద్రాధీనం చేయడం, దానిని హిందీ విశ్వవిద్యాలయంగా మార్పు చేయడం విధానానికి సంబంధించిన వైనందున పీటిని భారత హైదరాబాదు ప్రభుత్వాలే నిర్ణయించగలవనీ, విశ్వవిద్యాలయం తాలూకు వివిధ సంఘాలకు ఆతానాతు లేదనీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న శాసన సభలో ఉద్ఘాటించారు. అందుచే ఈ విషయాలను ఆయా సంఘాలకు నివేదించలేదనికూడా వారన్నారు.

ప్రశ్నోత్తరాల కాలంలో జి. హనుమంతరావుగారిప్రశ్నకు పైప్రత్యుత్తరం ఇచ్చాక, అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి ఈ విధంగా సమాధానమిచ్చారు: ఈ ప్రతిపాదనను మొట్టమొదట రెండు సంవత్సరాల క్రితం అప్పట్లో విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగావున్న నవాబ్ అలియావర్ జంగ్ విద్యామంత్రిత్వశాఖకూ, ప్రధాన మంత్రికీ తెలియచేశారు. అప్పుడు ఆయన కేవలం వ్యక్తిగతంగా ఈ సూచనచేసి వుండటంచేత విశ్వవిద్యాలయ సంఘాన్ని దేన్నీ సంప్రతించ నవసరంలేక పోయింది.

నూతన ప్రణాళిక ప్రకారం విశ్వవిద్యాలయ లక్ష్యం ఫెడరల్ భావను బోధనాభావంగా చేయడమే.

మధుసూదనరావుగారి ఆస్తి విషయమై ప్రశ్న

తర్వాత ముఖ్యమంత్రి, తమ బంధువు బి. మధుసూదనరావుగారి ఆస్తి విషయమై పాపిరెడ్డి (పి. డి. ఎఫ్.) గారు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఈ విధంగా జవాబు చెన్నారు: హైదరాబాదు జిల్లా పాషాబండ గ్రామంలో అతను 118 ఎకరాల ఖరీజ్ ఖుటా భూమికి పట్టా పొందిన మాట నిజమే అయితే, గగన్ పహాడ్ గ్రామానికి చెందిన హరిజనులు ఈ భూమిని సాగుచేసుకొంటున్నారన్నది గానీ, తహసీల్ ఆఫీసువారు ఈ భూమిని హరిజనులకు ఇస్తామని వాగ్దానం చేసినమాటగానీ, ఈ పట్టాను స్థానిక పరిపాలనా శాఖ మద్దతుతో అక్రమమార్గాన పొందారన్నదిగానీ ఎంతమాత్రం నిజంకాదు. ఈ భూమిని నేనూ, బ్రమరాంబాలే కొనుక్కొన్నారు. అందుచే ఈ ప్రశ్న అనవసరం నిందారోపణ. అనుబంధ ప్రశ్నలకు జవాబుగా, వేలం సక్రమంగా జరిగిందీ లేనిదీ దర్యాప్తు చేయవలసిందనీ, దానిపై తన చర్యతీసుకోవలసిందనీ తాను రివెన్యూ బోర్డుకు ఉత్తరువు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రూ. 285/లు వచ్చాయి, భూమి లోనుమారు 70 ఎకరాలు ఉత్తబంజరు అని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

ఆబ్కారీ కంట్రాక్టులు

ఆబ్కారీ కంట్రాక్టు లివ్వడంలో బంకట్‌లాల్ బద్రూకాకు ప్రత్యేకాభిమానం ఏమీ చూపలేదని ఆబ్కారీ మంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ కంట్రాక్టుల విషయమై వారింకా ఈ దిగువ వివరాలు తెలిపారు: కమీషనును మామూలు కంటే ఎక్కువ చేయాలని కొందరు కంట్రాక్టరులు 'సర్క్యులర్' చేసినట్లు తెలిసి, మేము టెండర్లకు దరఖాస్తులు పెట్టే వ్యవధిని హెచ్చించాము. ఈ లోగా నేను స్వయంగా కొందరు వ్యాపారస్థులను కలుసుకొని కనీస కమీషను ఆధారంగా టెండర్లు పెట్టుకోవలసిందని చెప్పాను. బద్రూకా అందుకు అంగీకరించారు. గత సంవత్సరం ఇచ్చిన కమీషను సుమారు రూ. 5,79,000/ టెండర్లు చూసినప్పుడు ఇతర కంట్రాక్టర్లు రూ 12,38,000/లు కమీషను కోరినట్లు తెలిసింది. బద్రూకా రూ. 5,62,000/లకే టెండర్ పెట్టారు. అందుచేత కంట్రాక్టు ఆయనకు ఇచ్చాము. ఇందువల్ల ప్రభుత్వానికి 5 లక్షలు మిగిలింది.

ఆయుధాలకు లైసెన్సులు

తెలంగాణాలో తుపాకుల కిచ్చిన లైసెన్సులు 3446 అనీ, లైసెన్సు లేకుండా 175 ఆయుధాలు వుండవచ్చునని అంచనా అనీ వీటిని స్వాధీన పర్చుకోవడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటున్నదనీ హోంమంత్రిబిందూ ముత్యాలరావు (కాం) గారి ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చారు.

పోలీసుచర్య అనంతరం హైదరాబాదు, నికింద్రాబాదులలో 19,164 ఆయుధాలు లోబర్చబడినవనీ, వాటిలో 2641 ఆయుధాలను తిరిగి ఇచ్చారనీ, ఇందులో పక్షపాతం ఏమీ చూపలేదనీ గన్ సేరివాల్‌కు సమాధానమిచ్చారు.

వరంగల్లు కాలేజి ప్రిన్సిపాలునియామకం

విద్యార్థుల నిరసన ప్రదర్శనం

వరంగల్లు, జూలై 27. స్థానిక కాలేజి ప్రిన్సిపాలు పదవికి యిటీవల జరిగిన నియామకానికి నిరసనగా నిన్న సుమారు 2 వేల మంది విద్యార్థులు ఒక ప్రదర్శనం జరిపారు. వీరు నినాదాలు చేసుకుంటూ వీధులవంబడి తిరిగారు.

హైదరాబాదులో గోధుమ రేషనింగు రద్దు

వరంగల్లు మొదలైనచోట్ల ఆగస్టు 2 నుంచీ పూర్తి రేషనింగు తొలగింపు

హైదరాబాదు, జులై 27: నేటి నుంచీ హైదరాబాదు రాష్ట్రంలో గోధుమపై రేషనింగు రద్దుచేశారు.

వరంగల్లు, ఖమ్మం మెట్టు, బెల్లంపల్లి, కొత్తగూడెంలలో ఆగస్టు 3 నుంచీ పూర్తి రేషనింగు తొలగిస్తారు. సప్లయిమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు 22.వ తేదీన ప్రకటించిన నూతన ఆహార విధానాన్ననుసరించి ఈ నిర్ణయాలు జరిగాయి. ఈ రాష్ట్రములో రేషనింగు అమలుచేసి 8 ఏండ్లయింది.

రాయలసీమ క్షుధార్తులకు ఖైదీల తోడ్పాటు

నిజాంద్రాబాదు జిల్లాజైలులోని ఖైదీలు ఒకపూట భోజనం మానుకొని, ఆ పదార్థాలను రాయలసీమ క్షుధార్తుల సహాయార్థం పంపవలసిందిగా కోరినట్లు అధికారికవర్గాలు తెలిసింది.

మంత్రి సోదరుడన్న పేరుతో మోసగించిన వ్యక్తిపై కేసు

తిరుపతి, జులై 25: నుబాలాక్కుణ్ణి, యింకా అనేకమంది పేర్లతో వ్యవహరించిన సి. రామచంద్రారెడ్డిపై తిరుమల సబ్ ఇన్‌స్పెక్టరు కొండయ్యగారు క్రి. ప్రా. కోడ్ 107 సెక్షన్ క్రింద కేసుపెట్టారు. (ఈ సెక్షన్ ప్రకారం నిందితుడైన వ్యక్తి 3 సం॥రాలు సత్ప్రవర్తనకు పూచీ ఇవ్వవలసి ఉంటుంది) ఈ కేసులో నిందితుడగు రామచంద్రారెడ్డి, మద్రాసుప్రభుత్వ స్థానికస్వపరిపాలనశాఖామంత్రి యస్ యస్ శేంకరరెడ్డిగారి సోదరుడనని, దేవస్థానం ఎస్. ఎస్. బ్లాక్‌లో ప్రత్యేక వసతి సంపాదించుకొన్నానని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును కలుసుకోబోతున్నానని చెప్పి టాక్సీ యజమాని ఎం. రంగన్నను మోసగించి కారు తీసుకొన్నాడని, యితను మోసంచేయడం వృత్తిగా పెట్టుకొన్నాడని, తాను గొప్ప ఉద్యోగస్థుల బంధువునని, సినీమా ప్రొడ్యూసరునని, యిత్యాదిమాటలు చెప్పి మోసం చేయడానికి అనేక ప్రయత్నాలు చేశాడని చార్జిషీటులో పేర్కొనబడింది. (స్వ.వి.)

మద్యనిషేధ నేరస్థులపై మేజిస్ట్రేటు జాలి

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, జులై 25: మద్యనిషేధ చట్టం ఉల్లంఘించి, క్రితం సంవత్సరం 29 తేదీ రాత్రి తలా ఒక డబ్బా సారా మోసుకొని పోతున్నారని మద్యనిషేధచట్టం 4 (1)ఎ. సెక్షన్ క్రింద శిక్షార్హులని ప్రొద్దుటూరు తాలూకా సబ్ ఇన్‌స్పెక్టరుగారు, యం. నాగిరెడ్డి హుస్సేన్‌సాహెబ్ డి. చిన్నవీరప్ప అను వారలపై పెట్టిన కేసులో ప్రొద్దుటూరు స్పెషల్ II. క్లాసు మేజిస్ట్రేటుగారు వీరిద్దరికు తలా 20 రూ. లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించనిపక్షంలో తలా నాలుగువారాలు విడిపెట్టు అనుభవించవలెనని తీర్పులో చెప్పారు. మేజిస్ట్రేటుగారి తీర్పులో యిలా చెప్పారు.

"ముద్దాయిలంతా కడు బీదవారు. రెక్కాడితేగాని డొక్కనిండదు. పరిస్థితుల వత్తిడివల్ల మద్యనిషేధచట్టమును ఉల్లంఘించారేగాని, నేరం చేయాలనే ఉద్దేశ్యం వారికి లేదు. ఎక్కడా ఉద్యోగం దొరకక, జీవనాధారంకోసం మరోదారి తోక్కవలసి వచ్చినది. ఇలాంటి పరిస్థితులలో నేరముచేసినా దాక్షిణ్యబుద్ధితో చూడాలిగనుక యింత తేలికశిక్ష విధించవలసి వచ్చింది."

భీమవరం మున్సిపాలిటీపై దావా

మున్సబుకోర్టు తీర్పు

భీమవరం, జూలై 25: బజారుగా ఉపయోగపడుతూన్న సందును, స్వంత ఉపయోగంనిమిత్తం యితరులకి ఇచ్చివేసేహక్కు మున్సిపాలిటీకి లేదని శ్రీయుతులు సాలపీరనాయుడు, ఎస్. వెంకట్రావుగారలు, మున్సిపల్ కమిషనులను, కలెక్టరు (ప్రతినిధిగా గార్డు) ప్రభుత్వాన్ని, గన్నవత్తుల సూర్యనారాయణమూర్తి, వెంకటసుబ్బమ్మలను ప్రతివాదులుగా పేర్కొని దావాలు వేసినదావాలో జిల్లా మునసబ్ జి.యస్. శాస్త్రిగారు వాదులకు అనుకూలంగా తీర్పు చెప్పారు.

తాము బజారుగా పనిగణించి తమ పదుపాయాలు కల్పించడంలేదనే ఆపథోపక్షిక్ బజారుగా విని యోగపడుతున్న సందును, యితరులకు యిచ్చివేసే హక్కు మున్సిపాలిటీకి లేదని, ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా చూచే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, యీదావాలో వాదులకు ప్రజలకు సహజంగా వున్నహక్కులకు భంగం వాటిల్లునని మునసబుగారు అభిప్రాయం వెల్లడించారు.

దావాకు సంబంధించిన వీధినిప్రభుత్వము మునిసిపాలిటీ, అన్యాక్రాంతముచేయుటకు లేదా, యితరులకు లేదా 3, 4 ప్రతివాదులు సూర్యనాగరత్నమ్మ పరోజమ్మలకు యిచ్చే వీల్లేదని తీర్పు నెబుతూ, వారులక్ష్యే ఖర్చు లిచ్చుకోవలసిందిగా ప్రతివాదులను ఆదేశించారు.

పురపాలక సంఘం నాకు 15-5-51వ తేదీ సమావేశమై యీదావాకు సంబంధించిన సందుకు మార్కెట్ వీధి రేటుకు శ్రీమతులు నాగరత్నమ్మ పరోజమ్మలకు యివ్వవచ్చునని తీర్మానంచేసి ప్రభుత్వమామోదానికి పంపాగు ఇందుమూలంగానే యీ దావా వేయడం జరిగింది.

అభివృద్ధి ప్రణాళికల అమలుకు 'రుబుల్సు' ఇచ్చినాఉపయోగిస్తాం

అమెరికా సహాయంపై పి. డి. ఎఫ్ సభ్యుల విమర్శకు హైదరాబాదు ప్లానింగ్ మంత్రి రాజుగారి సమాధానం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, జులై 26: భారత అమెరికా దేశాలు చేసుకొన్న సాంకేతిక సహాయ ఒడంబడికపై నిన్న హైదరాబాదు శాసనసభలో వాదప్రతివాదాలు జరిగాయి. పి. డి. ఎఫ్. నాయకుడు ఈ ఒడంబడికపై చేసిన విమర్శకు రాష్ట్ర ప్లానింగుమంత్రి కట్లూరి బసవరాజుగారు ఘాటైన సమాధానం ఇచ్చారు.

పబ్లిసెంటరీ డిమాండులలో ప్లానింగుకు సంబంధించిన దానిని మంత్రి ప్రతిపాదించగా కె. వెంట్రామారావుగారు (పి. డి. ఎఫ్.) కోతతీర్మానం ప్రతిపాదించారు. దానిపై చర్చలో పి. డి. ఎఫ్. నాయకుడు దేశపాండే ఈ ఒడంబడికను గురించి ఇల్లా అన్నారు. సమాజ వికాస కేంద్రాల పాలనలో ప్రతి అడుగునా అమెరికా సాంకేతిక నిపుణులశోక్యం ఉండాలని ఒడంబడికలో వుంది. దానినిబట్టి అమెరికా ప్రభుత్వం భారతదేశానికి చేసే సాంకేతిక సహాయానికి రాజకీయసంబంధాలు వున్నాయన్న దిద్యోతిక మవుతున్నది. అమెరికావారి ఉద్దేశం ఈ దేశంలో తమ పలుకుబడి పెంపొందించు కోవడము, తమ పరిశ్రమలకు వలసినన్ని ముడిపదార్థాలను పొందడము, తమ ఉత్పత్తులకు మంచి మార్కెట్ ఏర్పరుచుకోవడమునని అనిపిస్తోంది. కొసిని ట్రాక్టర్లు, కొంచెం సాంకేతిక సహాయం పొందకలిగినంత మాత్రాన మన భూమి సమస్యను పరిష్కరించలేము దీనికి తీవ్రమైన చర్యగం అవసరించాలి. ఈ సమాజవికాస కేంద్రాల పథకం జయప్రద మవుతుందా అనే నా సంశయం. అమెరికా సహాయాన్ని ప్రతి దేశభక్తుడూ నిరసించాలి. రాజకీయబంధాలు లేనప్పుడే ఏ ఋణానికైనా మేము సమ్మతిస్తాము.

వెంకట్రామారావుగారు అమెరికా సహాయం, భారతదేశ ఆర్థిక జీవనంపై క్రమంగా ఆధిపత్యం వహించడానికే పన్నిన పన్నాగం అన్నారు.

మంత్రి బసవరాజుగారు ఈ విమర్శకు ఈ విధంగా సమాధాన మిచ్చారు. పి. డి. యఫ్. విధానం తమకిష్టంకాని దల్లా చెడ్డదేనని బాజా వాయించడంగా కనబడుతోంది. ప్రభుత్వ స్కీములు మంచివైనాకూడా చర్చలలో రాజకీయ వివాదాలు తెస్తున్నారు.

ప్రభుత్వం దేశంలో ఒక క్రమబద్ధమైన సమాజాన్ని ఏర్పరచాలని కృషి చేస్తున్నది. పి. డి. యఫ్. కమ్యూనిస్టులూ తమను గృడ్డిగా అనుసరించే 'రూకా'ను సృష్టించాలని ఉద్దేశిస్తున్నారు. క్రమబద్ధమైన ఆర్థికవ్యవస్థను కోరే పార్టీ ఆర్థిక ప్రణాళికకు ప్రాతికూల్యం చూపడం ఆశ్చర్యకరంగా వుంది. సమాజవికాసకేంద్రాల ప్రణాళిక నిర్వహణలో ప్రభుత్వానికి స్వేచ్ఛవుంది. అమెరికా సహాయానికి ఏదోపరతు ఉన్నదనేదిఅబద్ధం. భావాలను ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవడానికి కమ్యూనిస్టులకు అభ్యంతరంలేదు. కాని ఆర్థికాభివృద్ధికి ఆర్థిక సహాయం సంపాదిస్తే ప్రతిఘటిస్తారు. కమ్యూనిస్టులు 'రుబుల్స్' (రష్యన్ నాణాలు) సంపాయించగలిగితే, అభివృద్ధి ప్రణాళికలను అమలు చేసేందుకు వాటిని మదుపుపెట్టడానికి ప్రభుత్వానికి అభ్యంతరంలేదు మన రాజకీయ ధర్మాలపై ప్రభావంకలిగివుండడానికే ఈసహాయం అనేది నిరాధారమైన విషయం. జాతిప్రతిష్ఠను నిలిపే విషయంలో ప్రభుత్వం ఎవ్వరికీతీసిపోదు. కాని కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేమటుకు దేశశ్రేయస్సుకుభంగంగా ప్రవర్తిస్తారు.

గంజి కేంద్రాలు కరవుపనులు

జిల్లాకలెక్టరుకు కడపతాలూకా రైతుసంఘ విజ్ఞప్తి

కడప, జులై 25: కడప తాలూకా రైతుసంఘం తిరవున సమర్పింపబడిన విజ్ఞప్తికి, జిల్లా కలెక్టరు పి. సి. జేమ్సుగారు సమాధానంగా, గంజి కేంద్రాలను మూసివేయవలసిందిగా తమ ఉత్తర్వులు చేయబోమని, అవసరమైతే మరికొన్ని కేంద్రాలు తెరవెదమని చెప్పారు.

తాలూకా రైతు సంఘ కార్యదర్శు డు జి. వెంకటరెడ్డిగారు (రూరాయబార వర్గ నాయకుడు) పీడిత ప్రజల కష్టాలను కలెక్టర్లు గారికి నివేదిస్తూ, నాగిరెడ్డిపల్లి జమ్మలమడుగు, కమ్మవారిపల్లి, కొప్పోలు మాచానూరు అంబవరం గ్రామాలలో, వర్షాభావంతో జీవనోపాధి కరువు తీరిందని అపోహలతో గంజికేంద్రాలు మూసివేయడం కాకుండా ప్రభుత్వ సభలో ఆర్థిక మంత్రి కడప జిల్లాలో గంజికేంద్రాలు మూసివేయబడలేదని చెప్పినమాటలు యదార్థమైనకు విరుద్ధముగా ఉన్నవని, గంజికేంద్రాలలో వృద్ధులకు, గర్భిణీస్త్రీలకు, పిల్లలకు మాత్రమే గంజిపోయుట సబబుగా లేదని, చెప్పారు. ప్రజలకు, పని కల్పించడం, తిండిపెట్టడం ప్రభుత్వ బాధ్యతే ప్రభుత్వమాదానికి పంపాగు ఇందుమూలంగానే యీ దావా వేయడం జరిగింది.

నెల్లూరుజిల్లా చేనేత సహకారసంఘ ప్రతినిధుల సభ

ధోవతులు చీరలు చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలని విజ్ఞప్తి

నెల్లూరు, జులై 26. నెల్లూరుజిల్లా చేనేతసహకారసంఘముల అధ్యక్షులు, ప్రతినిధులు, యీనెల 20 వ తేదీన, యిచటకోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో, కాశినబసవరాజుగారి అధ్యక్షతన సమావేశమైనారు. అక్కల కోటయ్యగారు సమావేశంలో ప్రారంభోపన్యాసం చేశారు. నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు బి. గోపాలరెడ్డిగారు జిల్లా చేనేత కార్మిక సంఘాధ్యక్షులు టి. రంగయ్య, ప్రధాన కార్యదర్శి టి రామకృష్ణయ్యగారలు సమావేశంలో ప్రసంగించారు.

చేనేత రిలీఫ్ స్కీమునుగురించి కాశిన బసవరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో వివరించారు.

చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ అనే పరమావధిని సాధించేందుకు చేనేతపారిశ్రామికులు ఐకమత్యాన్నలవరచుకొని చేనేత కాంగ్రెసును బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. అక్కల కోటయ్యగారు నూలుధరలు తగ్గించడం అవసరమని, కొన్నిరకాల వస్త్రముల ఉత్పత్తి చేసే పరిశ్రమకు ప్రత్యేకించాలని తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, చేనేతవారి సమస్య చాలా క్లిష్టభూయిష్టమై, శుక్లపక్షం కృష్ణపక్షం లా తిరుగుతోందని రాజాజీ, యీసమస్యను పరిష్కరించుటకు శాయశక్తులా ప్రయత్నించగలరని విశ్వసిస్తున్నానని అన్నారు.

తయారైన చేనేతవస్త్రాలు అమ్ముడుపోకపోవడమే అసలు ప్రధాన సమస్య అయిందని, ఎగుమతి మార్కెటు అభివృద్ధి అయినా యీ సమస్య పరిష్కార మవుతుందనే నమ్మకం కన్పించడంలేదని, చేనేతవారికోసమైనా "కుత్తిగా స్వదేశీ ఉద్యమం" ప్రారంభించడం అవసరమని, చేనేపట్టులను ధరించే అలవాటు ప్రజలు పెంపొందించుకోవాలని "జాతీయవారం" లా 'చేనేతవారం' కూడ మనం జరపాలని గోపాలరెడ్డిగారు సలహాయిచ్చారు.

పిమ్మట సమావేశంలో యీతీర్మానాలు ఆమోదింపబడినవి.

"చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకే ప్రత్యేకించాలి.

ప్రతి ధరలనుబట్టి నూలు ధరలను తగ్గించాలని దేశీయప్రత్తితో తయారైన 40 అంతకు తక్కువ నెంబర్లు నూలు విరివిగా సప్లయిఅయ్యేటట్లు చేయాలి.

మద్రాసురాష్ట్ర చేనేత కార్మిక కాంగ్రెసుకు, ముందు ఏర్పాటుచేయనున్న టెక్‌స్టయిల్ నిపుణుల కమిటీలో ప్రాతినిధ్యం యివ్వాలి.

చేనేతబట్టలపై పూర్తిగా అమ్మకం పన్ను మినహాయించాలి. చేనేత పరిశ్రమకు ప్రత్యేకంగా స్టేట్ డైరక్టరేట్‌ను యేర్పాటుచేయాలి. చేనేత వస్త్రముల ఎగుమతి మార్కెట్ విస్తరణకుబోర్డును యేర్పాటు చేయాలి.

జిల్లాలో చేనేత కేంద్రాలు గల ప్రాంతాలలో చౌకగా ధాన్యం విక్రయించేదుకాణాలు యేర్పాటు చేయాలి. జిల్లాలో చేనేత రిలీఫ్ స్కీమును వెంటనే అమలు జరపాలి.

యు డి. యఫ్ నుంచి ప్రగడకోటయ్యగారు నైదొలగినందుకు అభినందిస్తు మరో తీర్మానం చేశారు.

విద్యుచ్ఛక్తి వ్యాప్తికి అంచనాలు: ఖర్చు మొత్తాలు

అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు విశ్వనాథంగారి వివరణ

మద్రాసు, జులై 26: మద్రాసు అసెంబ్లీ ప్రతిపక్షనాయకులు తెన్నేటి విశ్వనాథంగారు ఆంధ్రప్రాంతాలపట్ల అన్యాయం జరగలేదని మద్రాసు ముఖ్యమంత్రి విద్యుచ్ఛక్తి పథకంపై చెప్పినదాన్ని పూర్వపక్షంచేస్తూ ఈ క్రింది అంకెలు ఇచ్చారు: "ముఖ్యమంత్రి ఇప్పుడు ఇచ్చిన అంకెల చర్చ మొదట్లోనే ఇచ్చిఉన్నట్లయితే నేను సేకరించిన అంకెలతో పోలిస్తే న్యాయం ఎటుఉన్నదో గోదరించేది. నేను కొన్ని అంకెలు ఇప్పుడు చెబుతాను. ముఖ్యమంత్రి నాటిని పరిశీలించవుగాక! పైకొంటాస్కీము విద్యుచ్ఛక్తిన్యాప్తి ఏర్పాట్లకు రూ. 60 లక్షలు కేటాయించారు. రూ. 37 లక్షలు ఖర్చుచేశారు. పెట్టూరుకు రూ. 35 లక్షలు కేటాయించి రూ. 24 లక్షలు వెచ్చించారు. మాయూరుకు రూ. 45 లక్షలు కేటాయించి 55 లక్షలు ఖర్చుపెట్టారు తంజావూరు - మాయవరం విద్యుచ్ఛక్తివ్యాప్తి స్కీములకు బడ్జెటులో రూ. 8 లక్షలు ఉంచి రూ. 7 లక్షలు ఖర్చుచేశారు."

"ఇక మాచ్‌బండేకు బడ్జెటులో రూ. 314 లక్షలు వేసి రూ. 81 లక్షలే ఖర్చుచేశారు. కంపెనర్లు ఇతర యంత్రాలు దొరకనందున మొత్తంతా ఖర్చు చెయ్యలేదని ముఖ్యమంత్రి అన్నారు, రూ. 3 కోట్లు ఖర్చుచెయ్యడానికి వలసిన యంత్రాంగం ఉండనే ఉన్నది. తుంగభద్రకోసం గత బడ్జెటులో రూ. 10 లక్షలు కేటాయించి రూ. 77,000 మాత్రమే వచ్చించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన అంకెలకు ఇది గూడా చేర్చి అన్వయించుకుంటే సత్యం కనిపిస్తుంది.

ముఖ్యమంత్రి: ఒకదానికి మరొకదానికి పోలికలేని సంగతుల పోల్చివారు ఒకచోటపనికి మరోచోటపనికి సాగా తేడాఉంటుంది. స్థలాన్నిబట్టి వలసిన యంత్రాలనుబట్టి, పనినిబట్టి ఖర్చు ఉంటుంది. గత ఏడాది పరిపాలనపై గౌరవసత్యం లేమైనా ఆరోపణ తెస్తే మనం ఆ సంగతి పరిశీలింపవచ్చు, చూడవచ్చు. సమన్వయం లోనే సందర్భంలో ఈ అంకెలు ఇవ్వరాదు. తర్వాత విద్యుచ్ఛక్తి శాఖామంత్రి సమాధానం ఇచ్చాక సభవారు పద్దుకు ఆమోదించారు.

మద్యపాన నిషేధం

ప్రజా సహకారానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మదరాసు, జులై 28: మద్యనిషేధం విజయవంతముగా అమలు పరుస్తానని తాను అసెంబ్లీలో గావించిన వాగ్దానాన్ని నెరవేర్చుటకు ప్రజలు మనస్ఫూర్తిగా సహాయ్యపడాలని మదరాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రంమదరాసు టెక్సుటైలు కార్మికుల యూనియన్ యాజమాన్యమున జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు. డా॥ సుబ్బరాయన్ గారు యీ సభకు అధ్యక్షతవహించారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. ఆదికేశవులుగారు ముఖ్యమంత్రి గారికి స్వాగత మొసగుచూ బి అండ్ సి మిల్లు కార్మికులు లోనౌతున్న కొన్ని నష్టాలను వివరించారు. చూళై మిల్లును తిరిగి తెరచేందుకుగల అవకాశమును ప్రభుత్వం పరిశీలించవలెనని కోరారు.

శ్రీ రాజగోపాలాచారిగారికి చూళై సేవాసంఘము జాతీయ యువక సంఘము సన్మాన పత్రాలు సమర్పించాక వారు గాంధీజీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

డా॥ సుబ్బరాయన్ గారు కార్మికులు తమ కోర్కెలను శాంతియుతమైన పద్ధతుల ద్వారానే సాధించుకోటానికి యత్నించాలని విన్నవించారు.

శ్రీ రాజగోపాలాచారిగారు తమిళములో ప్రసంగిస్తూ యిల్లా చెప్పారు: కొన్ని వార్తాపత్రికలకు యిప్పటి కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రతికూలంగా కల్పితములైన వార్తలు ప్రచురించడం నాకు తెలుసు. వాటిని ప్రజలు విశ్వసించకపోతే ప్రభుత్వం కష్టాలు చాలా తీరగలవు. కార్మికులు పనుక మద్యపానానికి కొంతవరకు అలవాటు పడినమాట వాస్తవమే. ఇటీవల అసెంబ్లీలో కొందరు కార్మిక ప్రతినిధులు యింకా తిదితిగులు రాష్ట్రంలో ప్రజలు దొంగిలనముగా సారాయమును విశేషంగా తయారు చేస్తున్నారని దాని వల్ల ప్రభుత్వం అమలుపరచిన మద్యనిషేధం వ్యర్థం కావడమేగాక ప్రభుత్వానికి ఆదాయంకూడా నష్టమగుచున్నదనే కారణమున నిషేధం రద్దు చేయాలని ప్రచారం చేశారు.

ప్రజలకు మద్యపానము చాలా అనర్థదాయకమనుటచేతి యీ నిషేధం సక్రమంగా కట్టుదిట్టముతో అమలు పరుపవలచి యున్నాము. ఈ ప్రయత్నము విజయవంతముగా కావటానికి ప్రజలు సహకరించి ప్రభుత్వానికి తోడ్పడాలని కోరుతున్నాను. మీ సహకారం ఉంటే నేను ప్రతిపక్షంవారికి నివరవకుండా ప్రశస్తోపయోగమైన కార్యక్రమములను నిర్వహింపగలను.

శ్రీ ప్రభాగారి ధన్యవాదాలతో సభ ముగిసింది.

ప్రజాపార్టీనుంచి యం. ఎల్. ఏ. బహిష్కరణ

శ్రీ యం. రాజేశ్వరరావుపై కేంద్రకమిటీ చర్య

మదరాసు, జులై 27: కిసాన్ మజ్దూర్ ప్రజా సోషలిస్టు కేంద్రకమిటి ఇవ్వాళ ఉదయం శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి ఇంటివద్ద సమావేశమై కొవ్వూరు రిజర్వు నియోజకవర్గమునుండి ఎన్నికోబడిన శ్రీ యం. రాజేశ్వరరావును ప్రజా పార్టీనుండి తొలగించుటకు నిశ్చయించి అసెంబ్లీ సభ్యత్వమునకు రాజీనామాఇచ్చి తిరిగి ఎన్నికకు నిలబడవలసిందనికోరారు. కొత్తచెనగరంరాజాగారిని కూడా పార్టీనుండి తొలగిస్తూ వారిని కూడ అసెంబ్లీసభ్యత్వమునకు రాజీనామాఇచ్చి తిరిగి ఎన్నికకు నిలబడవలసిందనికోరారు. కొత్తచెనగరంరాజాగారు యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు, ప్రజా పార్టీ సభ్యత్వములకు రాజీనామా ఇచ్చారు.

వచ్చే అక్టోబరులో మదరాసులో రాష్ట్రీకిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ సమావేశమును జరిపాలని కమిటీ నిశ్చయించింది.

స్థానికసంస్థలు, మునిసిపలుకవున్సిల్ ఎన్నికలలోపాల్గొనవలెననికూడా ఒక తీర్మానం చేశారు. అభ్యర్థులను నిలబెట్టే విషయంలో కాంగ్రెసుకు విరుద్ధమైన కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు ఇతరగ్రూపులతో పోటీలేకుండునట్లు ఒప్పందమునకు రావలెనని కమిటీ నిశ్చయించింది.

శ్రీ ప్రకాశంపంతులుగారి అధ్యక్షతన జరిగిన నేటి సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం, కె. వినాయకం, ఎస్. బి. ఆదిత్యన్‌లతోకూడాపదిమంది సభ్యులు హాజరయ్యారు.

గవర్నరు శ్రీశ్రీప్రకాశా

మదరాసు, జులై 27. మదరాసు గవర్నరు శ్రీశ్రీప్రకాశా కార్యదర్శి శ్రీ హెచ్. సాంబమూర్తి, మిలిటరి అసిస్టెంటు భగవాన్‌దాస్‌లతో కలసి బొంబాయినుండి రైళ్లల్లో ఇవ్వాళ ఉదయం తిరిగివచ్చారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల అలవెన్సు

మద్రాసు, జులై 26: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల హెచ్చుధరల అలవెన్సు ఏ నిష్పత్తిలోజీతంలో లీనం చెయ్యవలెనని కేంద్ర ప్రభుత్వంవారు ఉద్యోగుల సంఘాలను అడిగిరని తెలుస్తోంది. ఆవడిలో ఉద్యోగులు ప్రస్తుతం ఉండే అలవెన్సులో 50% పెంచి అందులో సగంజీతంలో లీనం చెయ్యాలని కోరారట.

ఆంధ్ర బాలానంద సంఘం

జార్జిటవున్ శాఖ ప్రారంభోత్సవం

మదరాసు, జులై 27: ఆంధ్ర బాలానందసంఘం జార్జిటవున్ శాఖ ప్రారంభం సందర్భమున నిన్న సాయంత్రం కచాలేశ్వర అగ్రహారంలో బహిరంగ సభ జరిగింది.

ఆంధ్ర బాలానందసంఘం బాలురు ముఖ్యంగా లేలుగుపిల్లల సాంఘిక, నైజ్ఞానిక, విద్యావిషయక అభ్యున్నతికోసం 1917 నుండి కృషిచేస్తూ నగరం నలుమూలల శాఖలను యేర్పాటు చేయుటకు ఉద్దేశించింది.

శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడు గారి అధ్యక్షతను జరిగినసభలో బాలానందసంఘ నిర్వాహకులు (రేడియో అక్కయ్య, అన్నయ్యలు) సంఘ ఉద్దేశ్యాలనుగురించి చెప్పారు.

శ్రీ పందిరి మల్లికార్జునరావు, వై. ఎస్. రావుగార్లు ఆంధ్ర బాలానంద సంఘం కృషిని ప్రశంసించారు.

సంఘసభ్యులచే వినోదప్రదర్శనం శ్రీ జి. కృష్ణమూర్తి భాగవతార్ గారిచే "సీతా స్వయంవరం" హరికథ జరిగిన తిరువాతి శ్రీ వై. ఎస్ శాస్త్రిగారి

ఏమండోయ్! చూచారా ఈ నవర్సులు?

THE NATIONS CHOICE

సావరిన్ స్నో టాల్స్

కోహినూరు కాస్మెటిక్స్ ప్రొడక్ట్స్ కంపెనీ లిమిటెడ్. మద్రాసు 26.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, విక్కాక, విసర్పులు, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగ వాటిని ఖండించి, మంచి బలమును వీర్య త్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 2 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద నిలయం, పెరిదేపి,
(నెల్లూరుజిల్లా)

దక్షిణ రైల్వే

గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం వద్ద స్టేషన్ కట్టడమును అభివృద్ధి పరుచుటకు టెండర్లు.

దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు 18, రీజినల్ ఇంజనీరుగారు పై పనికి నీలువేసిన టెండర్లు వారి ఆఫీసుకు 26 ఆగస్టు 1952 తేది మంగళవారం పగలు 12 గంటలవరకు పంపగోరుచున్నారు.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపబడవలెను. ఈ ఫారములు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసర్, సెంట్రల్ రీజియన్, మద్రాసు 3, కు ఫారము ఖరీదు క్రింద రు. 10/- లు (పదిరూపాయలు మాత్రమే) చెల్లించి, ఆ రసీదును హాజరుపెట్టి రీజినల్ ఇంజనీరువారివద్దనుండిపొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలో నైనను వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 25 ఆగస్టు 1952 తేది సోమవారం సా. 3 గంటల వరకు జారీ చేయబడును.

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును ఒరిజినలులో పంపవలెను.

బయానా మొత్తము రు.2,340/-లు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసరు సెంట్రల్ రీజియన్, మద్రాసు 3. కు 25 ఆగస్టు 1952 తేది సోమవారము సా. 3 గంటలు దాటకుండ, అడ్వాన్సుగా చెల్లించవలెను.

పనివిలువ ఇంచుమించు రు. 1,12,000/-లు.

కనీసపు మొత్తపు టెండరును గాని ఏ టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత రీజినల్ ఇంజనీరుగారికిలేదు.

మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ వర్క్సు శాఖ టెండరు నోటీసు

కంట్రాక్టు యం & యం నెం. 178 4" లడైయామీటరు గలవి 20,000 లున్నూ, 6" డైయామీటరు గలవి 5000 లున్నూ స్టోనవేర్ పైపులు సప్లయి:—

పైన వివరించిన కంట్రాక్టుకు సీలు వేసిన టెండరు 14-8-1952 గురువారం సాయంకాలం 3 గంటల వరకు రిప్పన్ బిల్డింగ్సులోని తమ ఆఫీసునందు కార్పొరేషన్ కమిషనరుగారు దాఖలు చేసికొందురు. ఈ టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపుకొనవలెను. సదరు ఫారములు, ఫారము 1-కి రు 3/- వంతున చెల్లించి మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీరుశాఖ పొందవచ్చును. ప్రతి టెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో రొకముగా టెండరు బయానా క్రిందచెల్లించిన రు 750/-ల రశీదు జత పర్చి పంపవలెను.

రిప్పన్‌బిల్డింగ్సు, మద్రాసు. 26-7-52. | సి. నరసింహం, కమిషనరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

రేడియో

బుధవారం, జూలై 30 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగువారు॥ 7-15 నుండ్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 కోదూరి లీలావతీదేవి వీణ, 5-50 ఎమ్. గోపాలాచారి (గాత్రం) 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-30 గ్రామస్థుల కార్యక్రమం నవ్యజ్యోతి (గీతము) రచన ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిని శేసాలు భూమిపనులుట (ప్రసంగం) ప్రకటనలు ధరలు వాతావరణం, 7 తెలుగు వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం కైకేయి వరములు (రామాయణ కాలక్షేపం) 7-30 సంగీత శిక్షణ 7-45వస్తు విశేషము (ప్రసంగం) 8 కోదూరి లావణ్యదేవి వీణ, 8-30 ఎమ్. గోపాలాచారి (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరినపాటలు (రి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 యస్. మీనాక్షి (గాత్రం), 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, (తమిళం), 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (రి), 2 తమిళమున వా॥, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, (తమిళం), 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 చంపల్ సారంగ్, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వా॥, (ఆంగ్లం), 6-20 ఎస్. సరళి (గాత్రం), 7 గీతమంజరి (రి), 7-15 తమిళమున వా॥, 7-30 జంత్రసమ్మేళనము, 7-45 తన్నీరై ప్రశస్త్యై. (తమిళ ప్రసంగం), 8 కే. ఆర్, లక్ష్మి (గాత్రం), 8-30 వేణువు (రి): 9 ఆంగ్లమునవా॥ 9-15విశ్వామితం(ఆంగ్ల ప్రసంగం) 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 టి. వి. వసంత (రి) 7-30 మద్రాసు (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వా॥; 2 గోటువాద్యము, నిలయ విద్వాంసుడు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 మద్రాసు (ఎ) వలె,

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె, 6-20 ఎ. యస్. చంగల్వరాయన్ వయొలిన్, 6-30 గ్రామస్థుల కార్యక్రమం నవ్యజ్యోతి (గేయం) విశేషాలు, భూమిపనులుట (ప్రసంగం). ప్రకటనలు, ధరలు, వాతావరణం. 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం: కైకేయివరాలు (రామాయణ కాలక్షేపం), 7-30 మద్రాసు (ఎ) వలె. 7-45 నీటియెద్దడి సమస్య (ప్రసంగం) 8 వినోద కార్యక్రమం, హరివిల్లు బృందగీతం, ఉద్యోచార కథ పాలపిట్ట (గీతం), నీలంరాయి (రూపకం), ఆకుపచ్చని ఆకు (బృందగీతం), పసుపుముద్దలు (నాటిక), నారింజ పళ్లోయి: పాట, అరుణరాగం (రూపకం) 8-30 మద్రాసు (ఎ) వలె, 9-30 తంతికోట్లాటియస్. సాంబమూర్తి (గాత్రం), 10 శాస్త్రీయ సంగీతం(రి)

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 వి. యస్. లక్ష్మి నారాయణ్, 7-45 ఖ్యాల్: ఫరజ్: షిములాబాయ్ పోతేదార్, 8-10 ఆంగ్లమున వా॥, 8-15 భజన్ సహదేవసింగ్, 8-28 సితార్: మహమ్మద్ ఖాన్, 8-35 భజలే: జహంగీర్ షెరఫ్, 8 ఖ్యాలేదేశ్ కర్: కమలాబాయ్‌పోతేదార్, 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 భక్తిరస కీర్తనే (రి), 12-50 మహారాష్ట్రమున వా॥, 1 హార్మోనిస్ట్ (రి), 1-10 గాన సుధ, 1-30 ఆంగ్లమున వా॥, 1-40 యుగళ గానం (రి). 1-50 తెలుగున వార్తలు,

సా॥ 5-30 పిల్లల కార్యక్రమం. 6 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 భజలే. జహంగీర్ షరీఫ్, 6-25 సితార్ మహమ్మద్ ఖాన్, 6-35 భజన్ సహదేవసింగ్, 6-45 గ్రామసీమ, రామకృష్ణుని సుభాషితములు, గేయమాల, విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం, 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ, స్త్రీల కార్యక్రమం, స్త్రీలపాటలతో వయోభేదాలు (రూపక కార్యక్రమం) 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు, 8-15 ఆంగ్ల ప్రసంగం, 8-30 శాస్త్రీయ సంగీతం. 9 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీలో వార్తలు, 9-30 సఘ్నిమాత్ ఉర్దూ నాటిక (ఉర్దూ), 10 ఖ్యాల్ మార్ కోమ్: కమలాబాయ్. పోతేదార్.

సవరణ

మదరాసు, జులై 28: 28 వ తేదీ ఆంధ్రపత్రిక రెండవ పేజీ 6 వ కాలం శ్రీ పంచపర్వేడ్డి గారి ప్రసంగంలో "గాన్ధి నిర్యాణం పంటసే జరగాలా మద్రాసు లేకుండా అది జరిగితే మంచిదా? అనే విషయాలలో మన మంత్రులలో భిన్నాభిప్రాయాలు ఉన్నవి" అని పొరపాటున పడింది. దానికి బదులు "మన మిత్రులలో భిన్నాభిప్రాయాలు ఉన్నవి" అని పాఠకులు గ్రహించ ప్రార్థన.

క్రీడారంగం:

మారథాన్ పరుగుపందెంలో జెక్ ప్రతినిధి జాటోపెక్ గెలుపు

నాలుగు పోటీలలో కొత్త రికార్డులు

హెల్సింకీ, జూలై 27: కడపటి వేళ మీటర్లు 5 వేల మీటర్ల పరుగుపందాలలో మొదటి వాడుగా వచ్చిన జెకోస్లావేకియా ప్రతినిధి ఎమిల్ జాటూపెక్ నేడు మారథాన్ పరుగుపందెంలోకూడా మొదటి వాడుగా వచ్చాడు. ఒక ఒలింపిక్ పోటీలలో ఒకవ్యక్తి మూడుపోటీలలో ప్రథముడుగా రావటమన్నది ఒలింపిక్ చరిత్రలో ఇదే మొదటిసారి ఈ పందెంలో నిర్ణయించబడ్డ 26 మైళ్లు 385 గజాలదూరాన్ని జాటూపెక్ 2 గంటల 23 నిమిషాల 3.2 సెకండ్లలో పూర్తిచేసి, 'రైలింజన్' అనే బిరుదును ప్రేక్షకుల దగ్గరనుంచి సంపాదించుకొన్నాడు.

10 వేల మీటర్ల నడకపందెంలోను 400 మీటర్ల రిలే (పురుషులు) పందెంలోనూ 100 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత పందెంలోనూ కొత్తరికార్డులు నెలకొల్పబడ్డవి.

బరువు నెత్తు పోటీలకు వెళ్ళి ఆంధ్ర ప్రతినిధి దండమూడి రాజగోపాల్ గారు దురదృష్టవశాత్తు ఇనప్లూయేంజా జ్వరంవచ్చి పోటీలలో పాల్గొనలేకపోయినారు. కామిసేని ఈశ్వరరావు, డి. పి. మణిగార్లు మాత్రమే పోటీలలో పాల్గొన్నారు.

కొత్త రికార్డులు

10 వేల మీటర్ల నడక, ఫైనల్సు (పురుషులు) 45 ని 28 సె. స్వీడన్ ప్రతినిధి మికేల్ సన్ పురుషుల 4000 మీటర్ల రిలే ఫైనల్స్ 8 ని 3.9 సె. జమైకా జట్టు. స్త్రీల 100 మీటర్లరిలే ఫైనల్సు 44.9 సె. అమెరికా జట్టు. పురుషుల 10 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత (సెమిఫైనల్సు) 57.1

మెట్టు మొదటి సారిగా బ్రిటన్ ఈ సారిగా బ్రిటన్ యీ వేళ ఒక వండి మెడల్‌ను, ఒక కంచు మెడల్‌ను సంపాదించింది. స్త్రీల హైజంప్ ఫైనల్స్‌లో 2 వ స్థానం పొందిన ఫైలాలెర్విన్ వండి మెడల్‌నూ, స్త్రీల 100 మీటర్ల రిలే పందెంలో బ్రిటిష్ జట్టు నలుగురూ మూడో స్థానం పొందికంచు మెడల్‌నూ సంపాదించారు.

పోటీల ఫలితాలు

మారథాన్ పరుగు (26 మైళ్ళ 385 గజాలు) పురుషుల ఫైనల్సు

(1) ఎమిల్ జాటోపెక్ (జెకోస్లావేకియా-2 గం-23-ని. 3-2 సె); ఆర్. కార్నో (అర్జెంటీనా); జి. జాన్సన్ (స్వీడన్).

(2) పురుషుల 100 మీటర్ల రిలే ఫైనల్సు-రెమిగినో, క్లార్క్‌ఫీల్డ్, డిలార్డ్ స్మిత్ (అమెరికా-40-1 సె) రష్యా జట్టు; హంగరీజట్టు.

(3) పురుషుల 400 మీటర్ల రిలే ఫైనల్సు-ఎ. వింట్, లాంగ్, మెక్నెల్ రోజెర్ (జమైకా-3 ని. 3-9 సె. కొత్త ఒలింపిక్ రికార్డు); అమెరికా; జర్మనీ.

(4) పురుషుల 10 వేల మీటర్ల నడక ఫైనల్సు-జె. మికేల్సన్ (స్వీడన్ 45 ని. 2-8 సెకండ్లు. పాత ఒలింపిక్ రికార్డుకన్నా 45. 2-6 సె); ఎఫ్. స్వాబ్ (స్విట్జర్లాండ్); బి. జుంక్ (రష్యా).

(5) పురుషుల డెకాథ్లాన్ ఫైనల్స్ (10 రకాలపోటీలు ఉండే పెద్ద పోటీ)-ఆర్. మాతియాస్ (అమెరికా-7337 పాయింట్లు); ఎం కాంబెల్ (అమెరికా); ఎఫ్. సిమన్స్ (అమెరికా).

6 పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత పందెం ఫైనల్సు - చార్లెస్ హ్యూజ్ (అమెరికా-57.4 సెకండ్లు) హెచ్. (సుజాకీ) (జపాన్) జలారెన్స్ స్వీడన్ 7 స్త్రీల హైజంప్ ఫైనల్స్ ఇ. బ్రాండ్ (దక్షిణాఫ్రికా - 5అ. 53/4అం); షీలా కెర్విల్ (బ్రిటన్) ఎ. చూడినా (రష్యా) 8 స్త్రీల 100 మీటర్ల రిలే ఫైనల్సు అమెరికా (449 సెకండ్లు - ప్రపంచ రికార్డు) జర్మనీ బ్రిటన్.

తొలిపోటీలలో ఒలింపిక్ రికార్డును మించిన ఆస్ట్రేలియా జట్టు నాలుగో స్థానానికి మాత్రమే వచ్చింది.

బరువు నెత్తు పోటీలు

వెట్ వెయిట్ తేరగతి ఫైనల్సు టి. కోనో (అమెరికా-ప్రెస్ 2311/4 పౌన్లు, స్నాచ్ 2583/4 పౌన్లు, జెర్క్ 308½ పౌన్లు, మొత్తం 798½ పౌన్లు) ఇ. లాపాటిక్ (రష్యా 771 పౌన్లు) వి. బెర్చెరిన్ (ఆస్ట్రేలియా 771 పౌన్లు) మిడిల్ వెయిట్ ఫైనల్సు—పి. జారి (అమెరికా-881 పౌన్లు), జి. గ్రాటన్ (కెనడా-859½ పౌన్లు), ఎస్. కిమ్ (కొరియా-841 పౌన్లు).

కుస్తీ, తుపాక్కి పోటీలు

గ్రీకో-రోమన్ పద్ధతి కుస్తీ ఫైనల్సులో ఫ్లై వెయిట్ తరగతిలో బి బూర్విచ్ (రష్యా), ఫిన్లండ్ ప్రతినిధి ఎల్. హోంకొలాను పాయింట్ల నిగాద ఓడించాడు. ఫెదర్ వెయిట్ తరగతిలో లెబనాన్ ప్రతినిధి ఖిహోజ్ రష్యన్ ప్రతినిధి తెలియనని పాయింట్లమీద ఓడించాడు. ఫెదర్ వెయిట్ తరగతిలో రష్యన్ ప్రతినిధి పానకిన్ హంగరీ ప్రతినిధి ఐ. పి. ఒల్సాన్‌ను చిత్తుచేశాడు

తుపాకీ కాల్పుటం పోటీ ఫైనల్సు-1 బి. జానసన్ (కెనడా- 192 పాయింట్లతో ప్రథమం పొందాడు) (2) కె. పాలోల్ స్టోవ్స్ (స్వీడన్ 191), హెచ్, విల్సన్ డాల్ (స్వీడన్ 190).

800 మీటర్ల పరుగాన్నుంచి రైఫుల్ కాల్పుటం (1) ఎ. బోగ్డానోవ్ (రష్యా) (2) ఆర్. బుర్క్లర్ (స్విట్జర్లాండ్) (3) హాంక్నైప్లైన్ (రష్యా)

వివిధదేశాల పాయింట్లు

ఆదివారంనాటికి, ఒలింపిక్ పోటీలు ప్రారంభమయిన వారానికి, వివిధ దేశాలు సంపాదించిన పాయింట్లు (స్థానాలవారీగా ఇచ్చిన పాయింట్లు) ఈ విధంగా ఉన్నవి. రష్యా 442, అమెరికా 347½, హంగరీ 122, స్వీడన్ 132½, జర్మనీ 92, స్విట్జర్లాండ్ 75. జకోస్లవేకియా 78½, బ్రిటన్ 79, ఆస్ట్రేలియా 61, ఫ్రాన్స్ 75, జపాన్ 54, ఇటలీ 44, ఫిన్లండ్ 69½, పర్షియా 35, టర్కీ 31, జమైకా 39, ఇండియా 17, బ్రాజిల్ 18, హాలెండ్ 16½, అర్జెంటినా 20½, లక్సెంబర్గ్ 13.

మారథాన్‌లో భారతీయప్రతినిధి

మారథాన్ పరుగుపందెంలో భారత ప్రతినిధి సూరత్ సింగ్ మఫర్ పోటీలో చివరివరకూ రాగలిగిన 53 మందిలోనూ 52 వ వాడుగా వచ్చాడు. 5 మైళ్లు తరువాత కాలుచెణికి నప్పటికి మొత్తందూరం పరుగెత్తి తీరుతానన్న మాటను నిలుపుకునే నిమిత్తం అట్లాగే ఆబాధతోనే, మొత్తం దూరాన్ని 2 గంటల 58 నిమిషాల 9.2 సెకండ్లలో పూర్తిచేశాడు.

ఢిల్లీకి 16 మైళ్ల దూరంలో ఉన్న కరాల అనే గ్రామంలో ఇతడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు. వయస్సు 22 సం॥ లు. ఎప్పుడూ భగవద్గీత పారాయణచేస్తూ వుంటాడు.

హైదరాబాద్ సైకిల్ పందెం

సికందరాబాద్, జూలై 27: హైదరాబాద్ స్టేట్ సైకిల్ ఛాంపియన్‌షిప్ మాన్సూన్ పోటీలు నేడు ఉదయం జరిగినవి. పందెం దూరం పదిమైళ్లు. కె. ఎస్. దయానంద్ (సికందరాబాద్) మొదటివాడుగాను (32 నిమిషాల 89.8 సెకండ్లు), కిషన్‌లాల్ రెండవవాడుగను, ధర్మరాజ్ (మెడికల్ కాలేజి) మూడవవాడుగాను వచ్చారు. దయానంద్‌కు బంగారు పతకాన్నీ, కిషన్‌లాల్‌కు వెండి పతకాన్నీ, ధర్మరాజుకు కంచు పతకాన్నీ ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు బహూకరించారు. పోటీలో పాల్గొన్న ఇతర 23 మందికీ సూవనీర్ సర్టిఫికెట్లు ఇవ్వబడ్డవి.

పోటీని హైదరాబాద్ స్టేట్ సైక్లిస్ట్స్ ఎసోసియేషన్‌వారు ఏర్పాటు చేశారు. పురానాపూల్ నుంచి మహబూబ్‌లో కమాన్ తయారీ ఇంటి వరకూ, సిమెంటురోడ్డుమీద పోటీ దూరం ఏర్పాటయింది. ప్రచార మంత్రి వి. బి. రాజు, సప్లయిమంత్రి చెన్నారెడ్డి, ఎక్సయిజుమంత్రి రంగారెడ్డి, పబ్లిక్ వర్క్సుమంత్రి నవాబ్ మహదీనవాజ్ జంగ్ గార్లూ, ఉన్నతోద్యోగులు కార్లలో పోటీదార్ల వెంట నడిచారు.

సైక్లిస్ట్స్ ఎసోసియేషన్ కాలేజీలకూ, స్కూళ్లకూ ఇటువంటి పోటీలు జరుపనిశ్చయించిందని గౌరవ కార్యదర్శి జిలానీ నల్లడించారు.

(స్వ. వి.)

రాజమండ్రిలో పారిశ్రామిక వస్తుప్రదర్శనం

రాజమండ్రి, జులై 25: స్థానిక శ్రీ గౌతమీ గ్రంథాలయము' మహోయోత్సవం గ్రంథాలయఆవరణలో 15రోజులపాటు అఖిలభారత స్వదేశీ పారిశ్రామిక వస్తుప్రదర్శనం నిర్వహించుటకు నిశ్చయించారు. దేవతారామమహాదేవరావుగారు యీ ప్రదర్శన కమిటీకి అధ్యక్షుడు. గ్రంథాలయ కమిటీ ప్రెసిడెంటు వాడ్రేవు బాపిరాజు, నిమ్మగడ్డ వెంకట నరసింహం, బుధిలాల్ షా, అద్దేపల్లి నాగేశ్వరరావుగార్లు మున్నగు పెద్దలు సభ్యులు. ఉత్తరహిందూస్థానమునుంచీ మైసూరునుంచి అనేకమంది పారిశ్రామికులు తమ వస్తుప్రదర్శనములకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుతూ వున్నట్లు తెలుస్తున్నది.

గాంధీ జయంత్యుత్సవములు

గాంధి జయంత్యుత్సవములు వెన్నేటి సత్యనారాయణగారి పర్యవేక్షణక్రింద ప్రారంభమై యిప్పటికి 15 రోజులయినది. ప్రతిరోజూ మూడుఘంటలా ప్రార్థన-50/60 మంది స్త్రీలచే సూత్రయజ్ఞము ప్రభుత్వ గ్రామోద్ధరణశాఖవారిచే ఖద్దరు అమ్మకమూ, వారమునకొకసారి గాంధీతత్వమునుగురించి బోధనాసభలు జరుగుచున్నవి.

(స్వ. వి.)

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 28: నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్ ధరలు. వండి (100తు) రు 161-7-0; బంగారం తులం 1-కి రు 90-4-0; పావరిన్ 62-8-0.

కరకట్టెరలు.161-4-0; 90-10-0; సావరిన్ 62-12-0.

చిత్తూరు జిల్లాలో గంజి కేంద్రాలు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మదరాసు జులై 28: ఉదరాసు అసెంబ్లీలో యీనాటి శ్రీ డి. సీతారామయ్యగారి ప్రశ్నకు సమాధానంగా చిత్తూరు జిల్లాలో కొన్ని గంజి కేంద్రాల అధ్యక్షులకు బిల్లులు మంజూరు చేయవద్దని వారుదుర్వాసు తాసీల్దారులకు జిల్లా అధికారులు తంతి ద్వారా ఈ లోపలవు చేసిన సంగతి ప్రభుత్వానికి తెలియదని గంజి కేంద్రాలలో సంఖ్యలెగ్గిన లెప్పు వాటిని మూలివేయకూడదని ప్రభుత్వం ఆదేశించియున్నదని రెవిన్యూమంత్రిగారు చెప్పారు.

గంజి కేంద్రాల అధ్యక్షులకు బిల్లుల మొత్తాలను ఆపకుండా తొందరగా అందునట్లు చూడమని ప్రభుత్వం రెవిన్యూ అధికారులకు తెలిపియేయున్నారని మంత్రిగారు ఒక ఉపప్రశ్నకు బదులుగా తెలిపారు.

ఎన్నికోద్యోగులకు అలవెన్సు

గత జనరలు ఎన్నికలలో పనిచేసిన ఉద్యోగులకు కొన్ని సందర్భాలలో భత్యాలు యింకా ఇవ్వబడలేదని యీ ఆలస్యానికి వారలనుండి దరఖాస్తులు ఆలస్యంగా అందడం కూడా కారణమని, యీభత్యాలను సాధ్యమైనంత త్వరలో ఇచ్చివేయమని జిల్లా కలెక్టరులను ప్రభుత్వం కోరియున్నదని ఆర్థికమంత్రిగారు శ్రీ యన్. శివరామరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఎయిడెడ్ బడి ఉపాధ్యాయులలో ఎందరికి యీఎన్నికపని చూచినందుకు భత్యాలు ఇంకా ఇవ్వవలసిన సమాచారం ప్రభుత్వానికి తెలియదని ఆర్థికగట్టాకైవాసియున్నామనికూడా ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు శ్రీ ఎ. ఆర్. కృష్ణయ్యర్ గారి ప్రశ్నకు బదులుగా తెలిపారు. ఈ భత్యాలు ఉపాధ్యాయులకు ఇచ్చే విషయంలో ఉద్భవించిన నిబంధనల సందేహం యిపుడుతీరిన దని ఆ భత్యాలు వారికి సాధ్యమైనంత త్వరలో యివ్వడమునుననికూడా వారు తెలియజేశారు.

వ్యవసాయ ఋణాల చెల్లింపు

పశ్చిమ గోదావరిజిల్లాలో కొన్ని గ్రామాలందు తుపాను బాధితుల సహాయార్థం యిచ్చిన వ్యవసాయ ఋణాలు వెంచవలసిన కాలప్రమాణము 5 ఏండ్లనుండి 10 యేండ్లకు పెంచుతూ ప్రభుత్వం ఎట్టి ఉత్తరవు చేయలేదని అందువల్ల ఆ సౌకర్యం యితర గ్రామాలకు పరితం వర్తింప చేయవలసిన ప్రశ్న ఉద్భవించదని రెవిన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలువాయకరుగారు ఆంగ్లములో శ్రీ బి. లక్ష్మీనరసరాజుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ నాగిరెడ్డిగారులేచి ప్రశ్న వేసిన సభ్యునికి ఆంగ్లభాష తెలియనందున సమాధానమునుకూడా తర్జుమా చేసి చెప్పాలని కోరగా ఆ విధమున తర్జుమా చేయించారు.

శ్రీ లక్ష్మీనరసరాజు:-నరసపూరు తాలూకాలో కొన్ని గ్రామాలకు ఆలాంటి సరుపాయాలు చేశారు. ఇతర గ్రామాలకుకూడా వక్తరింపచేస్తారా?

స:-నరసపూరు తాలూకా పశ్చిమ గోదావరిలో ఉన్నదో లేదో నాకు తెలియదు. వ్యవసాయ ఋణాల వసూళ్ల వ్యవధిని ప్రభుత్వం పెంచలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు:-మంత్రిగారు నరసపూరు తాలూకా ఎక్కడ ఉన్నదీ తెలియదని చెప్పడం ఆశ్చర్యంగా వుంది.

ఎన్. జి. ఓ. లపై రహస్య రికార్డులు

యస్. జి. ఓ. ల ప్రవర్తనమునకు సంబంధించిన రహస్య రికార్డులను ఉంచే పద్ధతిని రద్దుచేసే ఆలోచనలేదని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు శ్రీ జి. రామరావు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

శ్రీ సి. వి. కే. రావు:- నేరాలు చేసిన యస్. జి. ఓల సంఘాయిలను కూడా ఆరహస్య రికార్డులలో పొందుపరుస్తారా?

ముఖ్యమంత్రి:- అవసరమని దోచే సందర్భాలలో సంజాయిషీలు తీసుకొనే అధికారులు తమ అధ్యక్షులకు తమ కార్యనిర్వాహకులలో ప్రాప్తిస్తాయి.

అధికారుల అభిప్రాయాలు సాధారణంగా అంతే ఉన్నట్లుగా వ్యక్తి సమక్షంలో తోచ్చకుండాలి. బాహాటంగా ఉంటే ఆ సమయంలో బాధకం కావచ్చని ముఖ్యమంత్రిగారు ఒక ఉపప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆసుపత్రులకు వైద్యశాలలకు వర్తక కొట్లకు గుమస్తాల చట్టం వర్తింపు

ఆసుపత్రులకు వైద్యశాలలకు వర్తక కొట్లకు గుమాస్తాల చట్టం వర్తించదని వైద్య చికిత్సశాలలు ఆవశ్యకమైనసేవ చేస్తున్న కారణమున అవి యీ చట్టం నుండి మినహాయింపబడ్డవని కార్మిక మంత్రి డా॥ యు. కృష్ణరావుగారు శ్రీ యం. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

వైద్య చికిత్సాలయాలలో పనిచేసే నర్సులు కంపౌండర్లకు పనివేళ ఎక్కువ గానున్నవని వారిపనికి తగిన విధముగా వారికి ఎంతోకొంత లభించడంలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు యేమైనా అందనదాయని శ్రీ గాజేశ్వరరావుగారు అడిగిన అట్టి ఫిర్యాదులేమీ అందలేదని మంత్రిగారు అన్నారు.

రొంపేరు కాలువపద్ద బంజరు భూములు

గుంటూరు జిల్లాలో రొంపేరు కాలువ యిరువైపులలో బంజరు భూములు ఎన్ని ఎకరాలున్నవని వాటిలో ఎన్ని ఎకరాలను రాజకీయ బాధితులకు యివ్వబడినదని శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రశ్నే అడిగిన ప్రభుత్వానికి ఆ భోగట్టా తెలియదని ఆ సమాచారము కోరబడి యున్నదని రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు తెలిపారు.

శ్రీ కృష్ణగారు: రాజకీయ బాధితులకు యివ్వబడిన యీ భూములనువారు సాగుచేసుకోటానికి వీలుగ చేసేందుకు యిటీవల రెండువారాలలో పోలీసులు 80 మంది రైతులను అరెస్టు చేసిన సంగతి నిజమేనా?

స:- ప్రభుత్వం యీ విషయమై వివరాలకు వ్రాసి యున్నది. అంతకు పైగా నే నిప్పుడేమీ చెప్పలేను.

ఇంజనీరింగ్ కాలేజీలో ప్రవేశం

ఇంజనీరింగు కాలేజీలో విద్యార్థులకు ప్రవేశం యిచ్చేందుకు వెనుకటి సంవత్సరంలో చేసిన ఏర్పాట్లు చేయబడినవని హరిజనులు షెడ్యూలు జాతులకు 15% యితర వెనుక బడ్డ జాతులకు 25% స్థానాలు ప్రత్యేకించి తతిమా స్థానాలు అర్హతబట్టి తీసుకోడం అవుతుందని విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణరావుగారు శ్రీ స్వయంప్రకాశంగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

హరిజనులకు వెనుకబడ్డ జాతులకు మొదట అర్హతబట్టియిచ్చి స్థానాలకు పోటీ చేయటానికి అవకాశంయిచ్చి తరువాత మిగిలేవారికి ప్రత్యేక స్థానాలు యిచ్చే పద్ధతి అవలంబించాలని పలువురు సభ్యులు ఉపప్రశ్నల ద్వారా కోరారు.

ముఖ్యమంత్రిగారు విద్యార్థులను ఎంచే విషయంలో కమిటీకి ప్రభుత్వం కొన్ని సూచనలు చేసేస్తున్నదని అంతకుమించి ప్రభుత్వం కమిటీ వ్యవహారంలో జోక్యం కలుగజేసుకోడం సబబుకాదని కమిటీవారి నిర్ణయం పూర్తియయినాక అవసరమైతే యీ సంగతి విశదపరుస్తామని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రయాణం ఖర్చులు

కోయంబత్తూరు జిల్లాలో యిటీవల ముఖ్యమంత్రి పర్యటించినపుడు వారు రూ 141-3-0 ప్రయాణపు ఖర్చునుబడ్జెటారని పోలీసు బందోబస్తుకు రూ 482-4-6 ఖర్చుఅయినదని ముఖ్యమంత్రి స్వంతిగుమాస్తాల భత్యం క్రింద రూ 249-13-0 పట్టిందని ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు శ్రీ టి. నాగిరెడ్డిగారి ప్రశ్నకు బదులుగా తెలిపారు.

శ్రీ టి. నాగిరెడ్డి:- పోలీసుబందోబస్తు సాధారణంగా ప్రతిమంత్రి పర్యటనకు వెళ్ళేటప్పుడు ఉండేలాగున ఉండిందా లేక ఎక్కువగా ఉండిందా?

స:- ముఖ్యమంత్రికి ఉండవలసిన బందోబస్తులాగా ఉండింది.

రాయలసీమ అభివృద్ధిబోర్డు నామినేషన్లు

రాయలసీమ అభివృద్ధి బోర్డులో జిల్లాల ప్రజాప్రతినిధులను నియమించడంలో ఇటీవల యెన్నికలలో పరాజయం పొందిన కొందరు కాంగ్రెస్ అభ్యర్థులకు ఏదోపదవి యివ్వవలెనని తలంపుత